# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 242 గురువారం 14 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# వారికి రైతుబంధు కట్!

- తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..
- రైతుబంధులో సీలింగ్‌ను మొదలు పెట్టిన ప్రభుత్వం
- ఏడు శాతం రైతులకు రైతుబంధును కట్ చేయడానికి నిర్ణయం
- ఈ ఏడు శాతంలో పాడుబడ్డ భూములు(సాగులో లేని భూములు), ట్యాక్స్ పేయర్స్, పలువురు పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు
- తెలంగాణలో ఇప్పటి వరకు 84 శాతం రైతులకు రైతుబంధు నిధులను ప్రభుత్వం విడుదల
- మరో రెండు రోజుల్లో 93 శాతం మందికి రైతుబంధు నిధులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం




హైదరాబాద్

తెలంగాణలో రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రైతుబంధులో సీలింగ్‌ను ప్రభుత్వం మొదలు పెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఏడు శాతం రైతులకు రైతు బంధును కట్ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వివరాల ప్రకారం.. తెలంగాణలో రైతుల కోసం అమలవుతున్న రైతుబంధు పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతుబంధులో సీలింగ్‌ను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ఏడు శాతం రైతులకు రైతుబంధును కట్ చేయడానికి నిర్ణయించింది. ఈ ఏడు శాతంలో పాడుబడ్డ భూములు(సాగులో లేని భూములు), ట్యాక్స్ పేయర్స్, పలువురు పొలిటికల్ లీడర్లకు సంబంధించిన భూములు ఉన్నాయి. వీరి భూములకు రైతు బంధు కట్ చేసేందుకు కేబినెట్ కూడా ఆమోదం తెలిపినట్టు సమాచారం. మరోవైపు.. రాష్ట్రంలో రైతు భరోసా అమలు -మిగతా3లో



ఆ రోజే కేసీఆర్ నడుము విరగ్గొట్టి

# దేవుడు శిక్ష వేశాడు

- అందుకే అసెంబ్లీ ఫలితాల రోజే కేసీఆర్ నడుము విరగ్గొట్టి దేవుడు శిక్షించాడు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- టానిక్ షాపులు, మందు షాపులు, కాళేశ్వరం పేరుతో దోపిడీ చేశారని ఆరోపణ
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తోందని వెల్లడి
- కేసీఆర్ అధికారంలోకి వచ్చాక దళిత ముఖ్యమంత్రి అన్న మొదటి హామీనే అమలు చేయలేదని విమర్శ

నల్గొండ

హైదరాబాద్‌లో టానిక్ షాపులు, ఢిల్లీలో మందు షాపులు, కాళేశ్వరం పేరుతో దోపిడీ చేసి దక్షిణ తెలంగాణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాశనం చేశారని... అందుకే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజనే ఆయన నడుము విరగ్గొట్టి దేవుడు శిక్ష వేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... డబ్బుల ఆశతో కేసీఆర్ అల్లుడు, కొడుకులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లోకి వెళితే నీళ్ల సమస్యలతో కళ్ళలో నీళ్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిండి, ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయాల్సిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని... ఊళ్లకు పోతే నీళ్ల సమస్యలతో కళ్ళలో నీళ్లు వస్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. -మిగతా3లో



## ఎలక్టోరల్ బాండ్ల కేసుపై అన్ని వివరాలు గడువులోగా వెల్లడిస్తాం

- 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం
- దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తాం
- జమ్ముకశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లు 'ప్రజాస్వామ్య పండుగ'లో ఉత్సాహంగా పాల్గొవాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

# కాంగ్రెస్ వరాల జల్లు



- మహిళలకు రూ.లక్ష.. ఉద్యోగాల్లో 50శాతం..
- పేదింటి మహిళకు ప్రతి ఏడాది రూ.1 లక్ష ఆర్థిక సాయం
- మహిళలకు కాంగ్రెస్ 5 గ్యారంటీలు
- మహిళల కోసం 'నారీ న్యాయ్ గ్యారెంటీ'ని ప్రకటించిన కాంగ్రెస్
- నగదును ప్రతి ఏటా పేదల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని హామీ
- కేంద్ర నియామకాల్లో నారీమణులకు 50 శాతం కోటా
- వివరాలతో మల్లికార్జున ఖర్గే వీడియో విడుదల



## అన్ని బంధాలు తెంచుకున్నా

- ఆయనకు నచ్చినట్లు చేసుకోనివ్వండి: మమతా బెనర్జీ
- టీఎంసీ అభ్యర్థుల జాబితాపై అసహనం వ్యక్తం చేసిన మమత సోదరుడు బాబూల్
- ఎన్నికల సమయంలో ఏదో ఒక సమస్య సృష్టిస్తారని ఆరోపణ
- అత్యాశపరులు అంటే తనకు ఇష్టం ఉండదు
- ఆయన బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలిసిందని వ్యాఖ్య

# సీటు ఎవరికి ఇద్దాం?

- లోక్‌సభ అభ్యర్థుల ఖరారు
- ఇటు గాంధీభవన్‌లో.. అటు ఢిల్లీలో కీలక సమావేశాలు!
- మొత్తం స్థానాల్లో నాలిగింటిని ఇప్పటికే అభ్యర్థుల ఖరారు
- తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ అధ్యక్షతన సమావేశం
- మిగిలిన 13 పార్లమెంట్ స్థానాలపై అభిప్రాయ సేకరణ
- టికెట్ ఎవరికిస్తే బాగుంటుందనే దానిపై ఒక్కొక్కరి నుంచి విడివిడిగా సమావేశం



హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపు కోసం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తోంది. మొత్తం స్థానాల్లో నాలిగింటిని ఇప్పటికే అభ్యర్థుల్ని ఖరారు చేసింది. ఈ క్రమంలో మిగతా అభ్యర్థుల ఖరారు కోసం నేడు ఇటు హైదరాబాద్‌లో, అటు హస్తినలో కీలక సమావేశాలు నిర్వహిస్తోంది. బుధవారం గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ అధ్యక్షతన సమావేశం జరుగుతోంది. మిగిలిన 13 పార్లమెంట్ స్థానాలపై అభిప్రాయ సేకరణ చేస్తున్నారామె. ఆయా నియోజకవర్గాల వారీగా.. డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఇతరత్రా నేతలు ఈ భేటీలో పాల్గొంటున్నారు. టికెట్ ఎవరికిస్తే బాగుంటుందనే దానిపై ఒక్కొక్కరి నుంచి విడివిడిగా ఆమె అభిప్రాయం సేకరిస్తున్నారు. ఏఐసీసీ సూచనల మేరకే అభిప్రాయాలను సేకరిస్తున్నట్టు హస్తం పార్టీ నేతలు చెబుతున్నారు. అదే సమయంలో సాయంత్రం ఢిల్లీలో ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ సమావేశం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్తున్నారు. కాంగ్రెస్ సీఈసీ భేటీ అనంతరం.. మరికొన్ని పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థుల విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



ఆరూరి ఇంటి వద్ద

# హైడ్రామా

- బీజేపీ నేతలు సీరియస్
- హైడ్రామా మధ్య కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్...
- తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని స్పష్టీకరణ...
- ఆరూరి రమేశ్ బీజేపీలో చేరుతారని ప్రచారం
- ప్రెస్ మీట్ పెట్టి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తారని గుప్పుమన్న వార్తలు
- ప్రెస్ మీట్ నుంచి ఆయనను తీసుకెళ్లిన బీఆర్ఎస్ నాయకులు
- హైదరాబాద్‌లో కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్
- తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ స్పష్టీకరణ

హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ నేత ఆరూరి రమేష్ బీజేపీలో చేరేందుకు రెడీ కావడంతో ఆయన ఇంటి వద్ద హైడ్రామా క్రియేట్ అయ్యింది. రంగంలోకి దిగిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆయనను తన కారుతో వేరే చోటకు తరలించారు. ఇక, పరిణామాలపై బీజేపీ నేత సీతారాం నాయక్ స్పందించారు. ఈ సందర్భంగా -మిగతా3లో

# అన్ని బంధాలు తెంచుకున్నా



**కోల్‌కతా:** తన సోదరుడు బాబూల్ బెనర్జీతో అన్ని బంధాలను తెంచుకున్నానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. టీఎంసీ అభ్యర్థుల జాబితాపై బాబూల్ అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. దీంతో ఆయనపై అధినేత్రి మండిపడ్డారు. తన కుటుంబం, తాను అతడితో అన్ని బంధాలను తెంచుకున్నామని తెలిపారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ఏదో ఒక సమస్యను సృష్టిస్తారని, అత్యాశపరులు అంటే తనకు ఇష్టం ఉండదన్నారు. తాను కుటుంబ రాజకీయాలను విశ్వసించనని స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒకేసారి మొత్తం 42 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి దూసుకెళ్తున్నారు. అయితే అభ్యర్థుల ఎంపికపై సొంతపార్టీ నాయకులే ఆమెపై అసమ్మతి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సీఎం మమతా.. సోదరుడు బాబున్ బెనర్జీ కీలకమైన హౌరా లోక్‌సభకు ప్రకటించిన అభ్యర్థిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థుల జాబితాపై బాబుల్ చేసిన వ్యాఖ్యలను తాను విన్నానని... ఆయన బీజేపీతో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలిసిందని పేర్కొన్నారు. ఆయనకు నచ్చినట్లు చేసుకోనివ్వండి... ఆయనతో మాకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. హౌరా లోక్ సభ స్థానాన్ని సిట్టింగ్ ఎంపీకి ఇవ్వడం పట్ల బాబుల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు, కేంద్రం తీసుకువచ్చిన సీఏఏపై కూడా మమతా బెనర్జీ స్పందించారు. తాము దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. అసోం మాదిరి బెంగాల్లో శరణార్థి శిబిరాలను తాము కోరుకోవడం లేదన్నారు.

సిట్టింగ్ ఎంపీ ప్రసూన్ బెనర్జీకి సీఎం మమతా మరోసారి హౌరా స్థానం నుంచి ?అవకావం కల్పించారు. దీనిపై దీదీ సోదరుడు బాబున్ బెనర్జీ విమర్శించారు. 'హౌరాకు ఎంపిక చేసిన అభ్యర్థి విషయంలో నేను సంతోషంగా లేను. ఆయన ఎంపిక సరైంది కాదు. అక్కడ చాలా సమర్థులైన నేతలు ఉన్నారు. వారందిరినీ కాదని ప్రసూన్ తిరిగి అభ్యర్థిగా ఎంపిక చేయటం సరికాదు' అని బాబున్ అన్నారు. మరోవైపు బాబున్ బెనర్జీ బీజేపీలో చేరుతున్నారని ఊహాగానాలు వచ్చాయి. అయితే తాను ఏ పార్టీలో చేరనని.. మమాతా బెనర్జీతో ఉన్నానని, దీదీతోనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. తాను ఎంపిక చేసిన అభ్యర్థులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. అడ్డం తిరుగుతున్న బాబున్ బెనర్జీపై సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. 'నేను, నా కుటుంబం.. బాబున్ బెనర్జీతో సంబంధాలను వదులుకున్నాం. ప్రతి ఎన్నికల ముందు బాబున్ ఏదో ఒక సమస్యను తెరపైకి తీసుకువస్తాడు. అత్యాశ గల వ్యక్తులను నేను ఇష్టపడను.. కుటుంబ రాజకీయాలను నేను ప్రోత్సహించను. అందుకే నేను హౌరా స్థానంలో ప్రసూన్‌కు టికెట్ కేటాయించా. సోదరుడు బాబున్‌తో అన్ని సంబంధాలు తెంచుకున్నా' అని సీఎం మమతా బెనర్జీ అన్నారు. బాబున్ బెనర్జీ ఎప్పుడూ తన సోదరి సీఎం మమత బెనర్జీని విభేదిస్తూనే ఉంటారని తెలుస్తోంది. ఇక.. కరోనా సమయంలో కూడా బాబున్ బెనర్జీ కోవిడ్ నింబంధనలు ఉల్లంఘించటంతో సీఎం మమతా ఆగ్రహానికి గురయ్యారు.

# బలపరీక్షలో నెగ్గిన హర్యానా కొత్త సీఎం

**చండీగఢ్:** హర్యానా కొత్త సీఎం నాయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన బల పరీక్షలో విజయం సాధించారు. మూజువాణీ ఓటు ద్వారా విశ్వాస పరీక్షలో నెగ్గారు. బీజేపీ ప్రభుత్వానికి అయిదుగురు జేజేపీ ఎమ్మెల్యేలు, ఆరుగురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. ఇక 90 మంది సభ్యులున్న అసెంబ్లీలో 41 మంది బీజేపీ సభ్యులున్నారు. జేజేపీకి 10 మంది, కాంగ్రెస్‌కు 30 మంది, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌కు ఒక ఎమ్మెల్యే, హరియాణా లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే, ఏడుగురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు ఉన్నారు.

కాగా మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతో అనూహ్యంగా.. సైనీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వానికి 48 మంది ఎమ్మెల్యేల మద్దతుందని, బలనిరూపణకు బుధవారం అసెంబ్లీ ప్రత్యేక సెషన్ నిర్వహణకు అనుమతి ఇవ్వాలంటూ నూతన సీఎం సైనా గవర్నర్ బండారు దత్తాత్రేయకు లేఖ రాశారు.

జేజేపీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చారు. పార్టీ ఇచ్చిన విప్‌ను ఉల్లంఘించి కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీ చేరుకున్నారు. కానీ విశ్వాస పరీక్ష మొదలైన తర్వాత ఆ ఎమ్మెల్యేలు సభ నుంచి వెళ్లిపోయారు. ప్రతిపక్ష నేత భూపిందర్ హూడా, కాంగ్రెస్ ఎమ్మెల్యే బీబీ బత్రాలు సభను గంటపాటు వాయిదా వేయాలని కోరారు. రాష్ట్రంలో అస్థిరత్వం ఉందని, రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే రఘువీర్ కడియన్ డిమాండ్ చేశారు. బలపరీక్షపై సీక్రెట్ బ్యాలెట్ కావాలని డిమాండ్ చేశారు.



హరియాణాలో గడిచిన 48 గంటల్లో రాజకీయ ముఖచిత్రం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి బీజేపీ సీనియర్ నేత మనోహర్‌లాల్ ఖట్టర్, మంత్రి వర్గం మొత్తం రాజీనామా చేయడం మొదలు ఓబీసీ నేత నాయబ్ సైనీ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడందాకా మంగళవారం అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీట్ల సర్దుబాటు విషయంలో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో దుష్యంత్ చౌతాలా సారథ్యంలోని జననాయక్ జనతా పార్టీ(జేజేపీ)తో విభేదాలు ముదరడంతో ఖట్టర్ సీఎం పదవిని వదులుకోవాల్సి వచ్చింది. అయితే ఖట్టర్‌ను లోక్‌సభ ఎన్నికల్లో బరిలో నిలిపేందుకే బీజేపీ ఆయనను సీఎం పీఠం నుంచి దింపేసిందని మరో వాదన వినిపిస్తోంది.

# కాంగ్రెస్ వరాల జల్లు

పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో... దేశవ్యాప్తంగా మహిళా ఓటర్లను ఆకట్టుకునే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 'నారీ న్యాయ్ గ్యారెంటీ'ని ప్రకటించింది. ఇందులో భాగంగా బుధవారం మహిళలకు ప్రత్యేకంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. పేద కుటుంబాల్లోని మహిళలకు ఏడాదికి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందిస్తామని ఆ గ్యారెంటీలో తెలిపింది. ఈ నగదును ప్రతి ఏటా పేదల ఖాతాల్లోకి బదిలీ చేస్తామని వెల్లడించింది. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా చేపట్టే నియామకాల్లో నారీమణులకు 50 శాతం కోటా ఇవ్వనున్నట్లు తెలిపింది.

మహిళా ఓటర్లపై కాంగ్రెస్ పార్టీ వరాల వర్షం కురిపించింది. స్త్రీల సంక్షేమమే లక్ష్యంగా నారీ న్యాయ్ గ్యారెంటీని ప్రకటించింది. ఈ పథకాల ద్వారా ఏటా పేద కుటుంబాలకు చెందిన మహిళలకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. మహాలక్ష్మి, ఆధీ ఆబది పూరా హక్, శక్తి కా సమ్మాన్, అధికార్ మైత్రి, సావిత్రీబాయి పూలే హాస్టల్ వంటి ఐదు గ్యారెంటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరిగే కొత్త రిక్రూట్‌మెంట్లలో సగానికిపైగా మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివరాలు వెల్లడించారు. 'మహాలక్ష్మి', 'ఆది ఆబది-పూరా హక్', 'శక్తి కా సమ్మాన్', 'అధికార్ మైత్రి', 'సావిత్రీబాయి పూలే హాస్టల్' అనే ఐదు కీలక వాగ్దాలను మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మహాలక్ష్మి పథకం కింద పేద మహిళలకు రూ.1 లక్ష నగదు బదిలీ... ఆది అబది-పూరా హక్ కింద కేంద్ర ప్రభుత్వంలో చేపట్టే నియామకాల్లో 50 శాతం మహిళలకు ఇవ్వడం... శక్తి కా సమ్మాన్ పథకం కింద ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకంలో విధులు నిర్వర్తించే మహిళలకు నెలవారీ జీతంలో కేంద్రం ఇచ్చే వాటా రెట్టింపు... అధికార్ మైత్రీ పథకంలో న్యాయపరమైన హక్కుల విషయంలో మహిళలను విద్యావంతులను చేసి వారికి



సాధికారత కల్పించేందుకు వీలుగా ప్రతి పంచాయతీలో ఒక అధికార్ మైత్రి నియామకం... సావిత్రీబాయి పూలే హాస్టల్స్ పథకంలో భాగంగా ఉద్యోగం చేసే మహిళలకు రెట్టింపు హాస్టల్స్, ప్రతి జిల్లాలో కనీసం ఒక హాస్టల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఓ వీడియోను పోస్ట్ చేశారు. కొత్త రిక్రూట్‌మెంట్ ప్రకారం నియామకాల్లో సగం హక్కు మహిళలకు ఉంటుందని పేర్కొన్నారు. నారీ న్యాయ్ పేరుతో ఖర్గే ఈ హామీలను ప్రకటించారు. మరోవైపు భారత్ జోడో న్యాయ్ యాత్రలో ఉన్న రాహుల్ గాంధీ ఈ గ్యారెంటీలకు సంబంధించి వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల నెలవారీ ఆదాయానికి కేంద్ర ప్రభుత్వ సహకారం రెట్టింపు చేయనున్నారు. మహిళలకు వారి హక్కులపై అవగాహనతో పాటు సాధికారత కల్పించేందుకు ప్రతి పంచాయతీలో ఒక పారాలీగల్ ప్రొఫెషనల్‌ను నియమించనుంది. శ్రామిక మహిళలకు సురక్షితమైన ఆవాసం కల్పించేందుకు జిల్లా ప్రధాన కార్యాలయంలో పనిచేసే మహిళలకు ఒక హాస్టల్‌ను నిర్మించనుంది.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం.. ఢిల్లీలో మరో రెండు మెట్రో కారిడార్లు

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో రెండు కొత్త మెట్రో లైన్లను కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మెట్రో రైల్ ఫేజ్-4లో భాగంగా ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకు, లజపతి నగర్ నుంచి సాకేత్ జీ-బ్లాక్ వరకు నిర్మాణం చేపట్టనుంది. రూ. 8,339 కోట్లతో ఈ రెండు కొత్త కారిడార్ల నిర్మాణం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం సమవేశమైన కేంద్ర కేబినెట్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్‌పత్ నగర్ నుంచి సాకేత్ జీ బ్లాక్ వరకు 8.4 కి.మీ మెట్రో లైన్ ఎనిమిది స్టేషన్‌లను కలిగి ఉంటుందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. ఇక ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకు 12.4 కి.మీ పొడవు ఉంటుందని పేర్కొన్నారు. వీటి మధ్య పది స్టేషన్లు ఉండనున్నట్లు తెలిపారు. మార్చి 29 నాటికి వీటి నిర్మాణం పూర్తవ్వనున్నట్లు చెప్పారు. దీనితో రాజధాని మెట్రో నెట్‌వర్క్ ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో 450 కి.మీకి విస్తరించనుంది.ప్రధాని మోదీ అధ్యతన సమవేశమైన కేంద్ర కేబినెట్ భేటీ ముగిసింది. మార్చి 15న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ టర్మ్‌కు ఇదే చివరి కేబినెట్ కావడంతో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.





## ఎలక్టోరల్ బాండ్ల కేసుపై అన్ని వివరాలు గడువులోగా వెల్లడిస్తాం



**న్యూఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్ల కేసుపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు సుప్రీంకోర్టు గడువులోగా వెల్లడిస్తామని తెలిపారు. ఈ మేరకు మీడియాతో ఆయన అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. జమ్మూకశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లు 'ప్రజాస్వామ్య పండుగ'లో ఉత్సాహంగా పాల్గోవాలని అభ్యర్థిస్తున్నట్లు సీఈసీ అన్నారు. కాగా, '2024 ఫిబ్రవరి 15, మార్చి 11 నాటి ఆర్డర్‌లో ఎస్‌బీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా, మార్చి 12న ఎలక్టోరల్ బాండ్ల డేటాను ఎన్నికల సంఘానికి ఎస్‌బీఐ అందించింది' అని ఎన్నికల సంఘం మంగళవారం పోస్ట్ చేసింది. మరోవైపు 2019 నుంచి 2024 వరకు సుమారు 22,217 ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఇందులో ఇప్పటికే 22,030 బాండ్లను రిడీమ్ చేసినట్లు వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘానికి బాండ్ల డేటాను సమర్పించినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ సమాచారాన్ని పెన్‌డ్రైవ్‌లో ఈసీకి అందించినట్లు చెప్పింది. రెండు పీడీఎఫ్ ఫైళ్ల రూపంలో పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే మార్చి 15 సాయంత్రం 5 గంటలలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది.

## పాట్నా సివిల్ కోర్టు వద్ద పేలుడు..



## న్యాయవాది సహా ఇద్దరు మృతి

**పాట్నా:** బిహార్‌లోని పాట్నా సివిల్ కోర్టు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో ఇద్దరు మరణించారు. వీరిలో ఒకరు లాయర్ కూడా ఉన్నారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ఆ ఘటన వెలుగుచూసింది. సివిల్ కోర్టు కాంప్లెక్స్ వద్ద ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఒక్కసారిగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫర్మర్ పేలుడు సంభవించడంతో భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సివిల్ కోర్టు కాంప్లెక్స్‌లోని గేట్ నంబర్ వన్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో ఓ న్యాయవాదితో పాటు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. న్యాయవాదిని దేవేంద్ర ప్రసాద్‌గా గుర్తించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.ప్రమాదంపై న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు రంగంలోకి దిగి న్యాయవాదులను శాంతింప జేశారు. ప్రమాదంలో భారీగానే నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

## కాలిఫోర్నియా గాళ్స్... ఈ దొంగల ముఠాలో అందరూ మహిళలే!



అమెరికాలో ఓ దొంగల ముఠా గుట్టు రట్టయింది. ఈ ముఠా పేరు కాలిఫోర్నియా గాళ్స్. పేరుకు తగ్గట్టే ఈ ముఠాలో అందరూ ఆడవాళ్లే సభ్యులు. 12 మంది మహిళలు సభ్యులుగా ఉన్న కాలిఫోర్నియా గాళ్స్ ముఠాకు మిషెల్ మాక్ (53) అనే నడి వయసు మహిళ నాయకురాలిగా వ్యవహరిస్తోంది. ముగ్గురు పిల్లల తల్లి అయిన మిషెల్ మాక్ ఇప్పటివరకు తన ముఠా సాయంతో రూ.66 కోట్ల విలువైన సొత్తును చోరీ చేసింది. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే... కాలిఫోర్నియా గాళ్స్ ముఠా మేకప్ సామగ్రిని మాత్రమే దొంగిలిస్తుంది. ఏ స్టోర్ లో దొంగతనం చేయాలో మిషెల్ మాక్ స్వయంగా రెక్కీ చేస్తుంది. ముఠాలోని మిగతా సభ్యులు ఆమె సూచించిన స్టోర్ కు వెళ్లి తమ హస్తలాఘవం ప్రదర్శిస్తారు. బాగా పేరున్న బ్రాండ్ల మేకప్ ఉపకరణాలనే వీరు టార్గెట్ చేసేవారు. ఈ విధంగా ఫ్లోరిడా, టెక్సాస్ రాష్ట్రాల్లో వందల సంఖ్యలో చోరీలు చేశారు. చోరీలకు ఈ ముఠా సభ్యులు కార్లు, విమానాల్లో వెళ్లేవారు. ఖర్చులన్నీ ముఠా నాయకురాలు మిషెల్ మాక్ భరించేది. ఇక, చోరీ చేసిన సొత్తును ఏదో దొంగచాటుగా అమ్ముతారనుకుంటే పొరబడినట్టే. తాము కొట్టుకొచ్చిన మేకప్ సామగ్రిని ఓ ప్రముఖ ఈ-కామర్స్ పోర్టల్ లో దర్జాగా విక్రయించేవారు. పైగా, డిస్కౌంట్లు కూడా ప్రకటించి కస్టమర్లను ఆకర్షించేవారు. పోలీసుల ఈ ముఠా స్థావరంపై దాడులు చేయగా భారీ మొత్తంలో మేకప్ సామగ్రి లభ్యమైంది. ఆ భవనం ఎంత విలాసవంతంగా ఉందో చూసి పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. ఇటీవలే కాలిఫోర్నియా పోలీసులు మిషెల్ మాక్ ను అరెస్ట్ చేయడంతో ఈ ముఠా గుట్టురట్టయింది.

## యూసీసీ' అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ రికార్డు



**న్యూఢిల్లీ:** ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఫిబ్రవరిలో ఆమోదించిన యూనిఫామ్ సివిల్ కోడ్(యూసీసీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బుధవారం(మార్చ్ 13) ఆమోదముద్ర వేశారు. రాష్ట్రపతి ఆమోద ముద్ర పడటంతో యూసీసీ బిల్లు చట్టంగా మారింది. వివాహం, విడాకులు, వారసత్వ హక్కులు వంటి పర్సనల్ చట్టాలన్నింటిని ఒకే గొడుగుకు కిందకు తీసుకువచ్చి ఉత్తరాఖండ్ ప్రభుత్వం యూనిఫామ్ సివిల్ కోడ్ రూపొందించింది. తాజాగా ఈ బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయడంతో యూసీసీ అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ రికార్డు సృష్టించింది. యూసీసీ బిల్లు ముస్లింల సంప్రదాయ హక్కులను కాలరాసే విధంగా ఉందని, ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ విమర్శించిన విషయం తెలిసిందే.

# ఆరూరి ఇంటి వద్ద హైడ్రామా..



-మొదటి పేజి తరువాయి

సీతారాం నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. ఆరూరి రమేష్ ఇంటి వద్ద చోటుచేసుకున్న పరిణామాలు నాటకీయంగా ఉన్నాయి. నిన్న(మంగళవారం) అమిత్ షాను కలిసి బీజేపీలో చేరేందుకు రమేష్ రెడీ అయ్యారు. ఈరోజు ప్రెస్‌మీట్ పెట్టి బీజేపీలో జాయిన్ అవుతున్నా అని ప్రకటిస్తున్నానని మాకు చెప్పారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు ఆరూరి ఇంటికి వెళ్లి ప్రవర్తించిన తీరు సరికాదు. రమేష్ తన ఇష్టంతో సొంత నిర్ణయం తీసుకుంటే వీరికి వచ్చిన బాధేంటి?.

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ వ్యవహారంలో హైడ్రామా నడిచింది. హన్మకొండలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి పార్టీకి రాజీనామా చేస్తారనే ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశాన్ని పలువురు బీఆర్ఎస్ నాయకులు అడ్డుకొని... ఆయనను తీసుకెళ్లి... బుజ్జగించినట్లుగా వార్తలు వచ్చాయి. పార్టీకి రాజీనామా చేయవద్దని బీఆర్ఎస్ ముఖ్యనేత హరీశ్ రావు సహా పలువురు కోరినట్లుగా తెలుస్తోంది. రెండు రోజులుగా ఆరూరి రమేశ్ విషయంలో హైడ్రామా కొనసాగింది. చివరకు బుధవారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నేతలు రమేష్ జీవితం నాశనం చేయాలని చూస్తున్నారు. ఈ డ్రామాలన్నీ ప్రజలు చూస్తున్నారు. గతంలో నా రాజకీయ జీవితం కూడా బీఆర్ఎస్ నేతలే నాశనం చేశారు. నాకు %దీ=హా% చేసిన అన్యాయంపై 151 బుక్స్ రాయవచ్చు. దళితులకు వీళ్ళు గతంలో ఏమి చేశారని ఇప్పుడు వచ్చి బీఆర్ఎస్ వాళ్లు ఎం హామీ ఇస్తారు?. గతంలో ఎప్పుడైనా ఆరూరికి ఎర్రబెల్లి మద్దతుగా ఉన్నాడా?. ఆరూరి జీవితంతో ఎర్రబెల్లి, బీఆర్ఎస్ నేతలు ఆడుకోవద్దంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆయనను వరంగల్ నుంచి కేసీఆర్ నివాసానికి తీసుకు వచ్చారు. చర్చల కోసం కేసీఆర్ ఆయనను పిలిపించినట్లుగా చెబుతున్నారు. ఆరూరి రమేశ్ పార్టీ మారకుండా స్వయంగా కేసీఆర్ బుజ్జగించే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి రమేశ్**

రమేశ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఈ రోజు కేసీఆర్ నివాసం వద్ద ప్రత్యక్షమైన ఆరూరి రమేశ్ మాట్లాడుతూ... పార్టీకి చెందిన నేతలతో కలిసి తాను హైదరాబాద్ వచ్చానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని వెల్లడించారు. తాను నిన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలిశానని చెబుతున్నారని... కానీ అందులో వాస్తవం లేదన్నారు.

బీజేపీ నేత సీతారామ్ నాయక్ ఏమన్నారంటే...

ఆరూరి రమేశ్ నిన్న అమిత్ షాను కలిశారని... బీజేపీలో చేరేందుకు కూడా ఆయన సిద్ధమయ్యారని తెలిపారు. ఈ రోజు ప్రెస్ మీట్ పెట్టి ప్రకటన చేస్తానని చెప్పారని... ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు వచ్చి ఆయనను అడ్డుకున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్ నేతలు... రమేశ్ రాజకీయ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రమేశ్ తన ఇష్టపూర్తిగా బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తనకు బీఆర్ఎస్ చేసిన అన్యాయంపై 151 పుస్తకాలు రాయవచ్చునన్నారు. గతంలో దళితులకు బీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలన్నారు. ఇదివరకు ఎప్పుడైనా ఆరూరికి ఎర్రబెల్లి దయాకరరావు మద్దతుగా నిలిచారా? అని ప్రశ్నించారు.

## ఎన్నికలవేళ ఎల్ఆర్ఎస్ అమలుపై ఉత్కంఠ!

[illegible] ప్రభుత్వం [illegible] ఎల్ఆర్ఎస్‌పై నిర్ణయం [illegible] నుంచి పెండింగులో [illegible] క్రమబద్ధీకరణ [illegible] 31లోగా అమలు [illegible] ఆదేశించారు. ఓ పక్క ప్రభుత్వ గడువు [illegible]ముంచుకొస్తుంది. మరోవైపు ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సమయం దగ్గర పడుతుండడంతో అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ అమలవుతుందా? లేదా? అని ప్రజల్లో చర్చలు మొదలవుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ త్వరలో విడుదల చేయనుందని తెలుస్తుంది. ఒకసారి నోటిఫికేషన్ వచ్చాక పథకాన్ని అమలు చేయడంపై పలు సందేహాలు వస్తున్నాయి. సుమారు 25.44 లక్షల దరఖాస్తులను అధికారులు పరిష్కరించాల్సి ఉంది. వీటిపై ఇప్పటికే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వ్యాజ్యాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి ఆదేశాలను కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు అధికారులు కసరత్తు చేపట్టి.. ప్రభుత్వామోదం కోసం పత్రాలను సైతం పంపినట్లు తెలిసింది.

**రెండు దశల్లోనే తనిఖీ ప్రక్రియ..**

ఎల్ఆర్ఎస్ కోసం పెట్టిన దరఖాస్తులను తనిఖీ చేసేందుకు ముందుగా మూడు దశలను ఖరారు చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించటం ఒకటి. అర్హమైనదా.. కాదా.. నిర్ధారించి నోటీసులు జారీ చేయటం రెండో దశ, అర్హమైన వాటికి మూడో దశలో దరఖాస్తులను ఆమోదించడం. అయితే



మార్గదర్శకాల రూపకల్పనకు ప్రభుత్వం నిర్దేశించిన గడువు తక్కువగా ఉండటంతో దరఖాస్తుల తనిఖీ ప్రక్రియను రెండు దశల్లోనే పూర్తి చేయాలని నిశ్చయించారు.

క్షేత్రస్థాయి తనిఖీ పూర్తి చేసి అర్హమైనదా? కాదా? అన్న నోటీసులతో పాటు చెల్లించాల్సిన మొత్తం వివరాలతో నోటీసు జారీ ప్రక్రియ అంతటినీ ఒకే దశలో పూర్తి చేయాలని ప్రతిపాదించారు. అర్హత పొందిన దరఖాస్తుదారులు నిర్ధారిత మొత్తాన్ని చెల్లించిన మీదట ఆమోదించే ప్రక్రియను రెండో దశలో పూర్తి చేయాలని నిర్ణయించారు.

## టీఎస్ టీజీగా మారుస్తూ గెజిట్ నోటిఫికేషన్

**హైదరాబాద్ :** వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీ కి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం యా పేరును ఎఉగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని నిర్ణయించారు సీఎం రేవంత్ రెడ్డి. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్‌ను యా నుంచి 'ఎఉ' మార్పు చేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు సైతం ఇదే తరహాలో మార్పులు జరిగాయి. అప్పటివరకూ ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లను యథావిధిగా కొనసాగిస్తామని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ నెంబర్ ప్లేట్స్ తోనే 30 లక్షల వాహనాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాహనదారులపై భారం పడకుండా రవాణాశాఖ ఆ విధంగా వ్యవహరించింది. తెలంగాణలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. ఇప్పటివరకూ టీఎస్ పేరిట రిజిస్ట్రేషన్లు జరగగా.. ఇకనుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాల నెంబర్ ప్లేట్లపై 'ఎఉ'గా మార్చనున్నారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. వాహన రిజిస్ట్రేషన్లలో యా బదులు ఉద్యమ నినాదం అయిన ఎఉ ఉండాలన్నది 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గత నెలలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మరోసారి హైదరాబాద్ దాహార్తిని తీర్చనున్న జంట రిజర్వాయర్లు

**జంట రిజర్వాయర్లతో ఇక పనిలేదన్న గత ప్రభుత్వం!**

**అయితే, ఇప్పటికీ నగర ప్రజల నీటి అవసరాలు తీర్చుతున్న ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్**

**జంట జలాశయాలను నిర్మించిన ఆఖరి నిజాం పాలకుడు**

హైదరాబాద్ నగర భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆఖరి నిజాం పాలకుడు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పేరిట జంట రిజర్వాయర్లను నిర్మించారు. ఎంతో చారిత్రక ప్రాశస్త్యం ఉన్న ఈ రెండు రిజర్వాయర్లతో ఇక పనిలేదని గత ప్రభుత్వం భావించినా, ఇప్పుడా జంట రిజర్వాయర్లే ఈ వేసవిలో హైదరాబాద్ వాసుల గొంతు తడపనున్నాయి. హైదరాబాద్ నగర ప్రజల వినియోగం కోసం ఉస్మాన్ సాగర్ నుంచి ఏడాది పొడవునా 64 మిలియన్ లీటర్ల నీటిని విడుదల చేస్తున్నారు. అదే సమయంలో, ఈ ఏడాది ఆరంభంలో హిమాయత్ సాగర్ నుంచి 7 మిలియన్ లీటర్ల నీటిని విడుదల చేయగా, ఇప్పుడా నీటి విడుదలను 13 మిలియన్ లీటర్లకు పెంచారు. కొన్నాళ్లుగా హైదరాబాద్ నీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై ఆధారపడుతున్నారు. అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఉపయోగించుకుంటూ నాగార్జునసాగర్ నుంచి హైదరాబాద్ నగర రోజువారీ అవసరాల కోసం 1,254 మిలియన్ లీటర్ల నీటిని పైప్ లైన్ ద్వారా తరలిస్తున్నారు. అయితే, సాగర్ డ్యామ్ లో నీటి మట్టం అంతకంతకుపడిపోతోంది. సాగర్ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 590 అడుగులు కాగా, మార్చి 11 నాటికి 514 అడుగుల మేర నీటిమట్టం ఉంది. గతేడాది అదే తేదీ నాటికి సాగర్ లో 539.3 అడుగుల నీటిమట్టం ఉంది. గతేడాదితో పోల్చితే నీటి లభ్యత కూడా తగ్గిపోవడంతో, హైదరాబాద్ జంట రిజర్వాయర్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. కేసీఆర్ సర్కారు నిరుపయోగం అని భావించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలే ఈసారి కూడా హైదరాబాద్ నీటి కొరతను తీర్చనున్నాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ బీ) దీనిపై స్పందిస్తూ... నాగార్జున సాగర్ డ్యామ్ నుంచి నిత్యం 270 గ్యాలన్ల నీటిని అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు, కృష్ణా తాగు నీటి పథకం 1,2,3 ఫేజ్ లకు పంపింగ్ చేస్తున్నామని వెల్లడించింది. జులై చివరి వరకు నీటి అవసరాలు తీర్చేలా అత్యవవసర నీటి పంపింగ్ ఏర్పాట్లు పూర్తయ్యాయని, నీటి మట్టం డెడ్ స్టోరేజికి చేరుకోగానే అత్యవసర నీటి పంపింగ్ మొదలవుతుందని బోర్డు తెలిపింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా గోదావరి నది నుంచి అత్యవసర పంపింగ్ కు ఏర్పాట్లు చేశామని, అదనపు జలాల కోసం ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట రిజర్వాయర్లు ఉండనే ఉన్నాయని అధికారులు వివరించారు. అదే సమయంలో సింగూరు, మంజీర జలాశయాల్లో నీటి మట్టాలు కూడా సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు.

## 'నన్ను ఎవరూ కిడ్నాప్ చేయలేదు.. బీఆర్ఎస్‌లోనే ఉన్నా'



**హైదరాబాద్:** గత రెండు రోజులుగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ మారబోతున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఆయన బీఆర్ఎస్ పార్టీ మారి బీజేపీలో చేరుతున్నారని చర్చ జరిగింది. ఆయన పార్టీ మార్పుపై వరంగల్‌లో ఈరోజు హైడ్రామా కొనసాగింది. ఏకంగా ఆయన్ను బీజేపీలో చేరకుండా బీఆర్ఎస్ నాయకులే కిడ్నాప్ చేశారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరూరి.. బీఆర్ఎస్ పార్టీ సీనియర్‌నేత ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి హైదరాబాద్ వచ్చి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మీడయాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్‌లోనే కోనసాగుతున్నా. అమిత్ షాను కలవలేదు.. కానీ, బీజేపీ నాయకులను మాత్రమే కలిశాను. మా పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారు. నన్ను బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు. మా పార్టీ నేతలు నన్ను కిడ్నాప్ ఎందుకు చేస్తారు?' అని ఆరూరి స్పష్టత ఇచ్చారు.

## ఆ రోజే కేసీఆర్ నడుము విరగ్గొట్టి దేవుడు శిక్ష వేశాడు



-మొదటి పేజి తరువాయి

డబ్బుల ఆశతో కేసీఆర్ అల్లుడు, కొడుకులు... హైదరాబాద్‌లో టానిక్ షాపులు, ఢిల్లీలో మందు షాపులు, కాళేశ్వరం పేరుతో దోపిడీ చేసి దక్షిణ తెలంగాణను నాశనం చేశారని విమర్శించారు. అందుకే రిజల్ట్ వచ్చిన రోజే కేసీఆర్ నడుము విరగ్గొట్టి దేవుడు శిక్ష వేశారన్నారు. డిండి, ఎస్ఎల్ బీసీ పూర్తి చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. రోజుకు నలుగురు పార్టీ మారుతుంటే బీఆర్ఎస్ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న మొదటి హామీనే అమలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ మొదటి ఐదేళ్లలో మహిళా మంత్రి లేని రాష్ట్రం కాబట్టే వారి ఉసురు తగిలి కరువు వచ్చిందని వ్యాఖ్యలు చేశారు. అన్ని వర్గాలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. చచ్చిన పాము లాంటింది బీఆర్ఎస్ పార్టీ.... ఎంపీ ఎన్నికల్లో ఈసారి ఒక్క సీటూ రాదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

రోజుకు నలుగురు పార్టీ మారుతుంటే బీఆర్ఎస్ ఎక్కడ ఉంటుంది? అని ప్రశ్నించారు. కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్న మొదటి హామీనే అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ మొదటి అయిదేళ్లలో మహిళా మంత్రి లేని రాష్ట్రం కాబట్టే వారి ఉసురు తగిలి కరవు వచ్చిందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు. బీఆర్ఎస్ చచ్చిన పాములాంటిదని... ఎంపీ ఎన్నికల్లో ఈసారి ఒక్క సీటూ రాదని జోస్యం చెప్పారు.

## వారికి రైతుబంధు కట్!

-మొదటి పేజి తరువాయి




సమయానికి మరింత సీలింగ్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. తెలంగాణలో ఇప్పటి వరకు 84 శాతం రైతులకు రైతుబంధు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మరో రెండు రోజుల్లో 93 శాతం మందికి రైతుబంధు నిధులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో, త్వరలోనే రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కానున్నాయి.

## మార్చిలోనే మండుతున్న ఎండలు.. రికార్డవుతున్న అధిక ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్:** మార్చినెల సగం గడవక ముందే తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి.గత ఏడాదితో పోల్చితే అధిక ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ప్రస్తుతం రోజువారి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగైదు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. రెండుమూడు రోజులుగా జిల్లాలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలపైనే నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా తలమడుగులో మంగళవారం 40.5 డిగ్రీలు, ఆదిలాబాద్ అర్బన్ లో 40.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇప్పటివరకు.. రాష్ట్రంలో ఇవే అత్యధిక ఉష్ణోగ్రతలు కావడం గమనార్హం. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కొండాపూర్ లో 40.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సిద్దిపేట జిల్లాలో అత్యధికంగా 40.3 డిగ్రీల సంగారెడ్డి జిల్లాలో 39.6 డిగ్రీలు, మెదక్ జిల్లాలో 38.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## కేసీఆర్ ఏం మాట్లడుతుండో ఆయనకే తెలియాలి.. జీవన్‌రెడ్డి ఎద్దేవా

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లడుతుండో ఆయనకే తెలియాలని ఎమెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఖరీఫ్ సాగు నీరు అందకపోవడానికి కేసీఆరే కారణమన్నారు. కరువుకు కేసీఆరే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ ప్రాజెక్టని అన్నారు. కమిషన్ల కక్కుర్తితోనే మిషన్ భగీరథ ప్రాజెక్టు తీసుకొచ్చారని ఆరోపించారు. ఆ సలహా ఇచ్చిన అధికారిని ఉరి తీయాలని తాను సభలోనే చెప్పానన్నారు. పంటలు తడి ఆరకుండా చూడాలన్నారు. కాళేశ్వరం, యాదాద్రి పవర్ ప్రాజెక్టుపై పవర్ కొనుగోలుపై జ్యూడిషరీ ఎంక్వయిరీ వేయడంతో కేసీఆర్ పరేషన్లో పడ్డారన్నారు. మూడు పిల్లర్లు దెబ్బతింటే ఐపోయిందా అని కేసీఆర్ అంటుండు అని.. గుండె పోయిన తర్వాత మనిషి బతుకుతాడా ? అని ప్రశ్నించారు. "సభకు రాకుండా టీవీ ముందుకు వస్తా అంటుండు. నిన్ను ఎవరైనా అవుతున్నారా? నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ప్రభుత్వమైన ఏర్పడిన 100 రోజుల్లో హామీలను అమలు చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ 10 ఏళ్లల్లో చెయ్యలేనివి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో చేసి చూపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీ కూడా కనుమరుగవుతుందు. భాష గురించి కేసీఆరే మాట్లాడాలి. బీఆర్ఎస్ నేతలకు ఇన్ని రోజులు కేసీఆర్ మాట్లాడితే వినసొంపుగా ఉంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే సీసం పోసినట్లు ఉందా? మా పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఢిల్లీ లో ఉంది. సమావేశాలకు వెల్లాల్సిన అవసరం మాకు ఉంటుంది. మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ ఎందుకు వస్తున్నారు?" అని జీవన్ రెడ్డి నిలదీశారు.

## సంపాదకీయం

# అవినీతి లొసుగులు సరిదిద్దాలి

ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో ఎస్బీఐ పిటిషన్ దాఖలు చేస్తే, ఈ పొడగింపు కుదరదంటూ.. మార్చి 12వ తేదిలోపు వివరాలు సమర్పించాలని ఆదేశించింది. దీంతో నిన్న సాయంత్రం ఎస్బీఐ ఆ వివరాలను ఈసీకి సమర్పించింది. ఈ వివరాలని మార్చి 15 సాయంత్రం 5 గంటలలోపు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని ఈసీని సైతం కోర్టు ఆదేశించింది. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని 2024 ఫిబ్రవరి 15న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బెంచ్ ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది. అయితే, ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెల్లుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి, కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది... కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరో సవరణ రాజ్యాంగబద్ధత గురించి. ఈ రెండు అంశాల్లోనూ కేంద్రానికి ప్రతికూలంగానే కోర్టు తీర్పు వెలువడింది. పౌరులు తమ 'ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగంలోని 19(1 )(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. ఈ తీర్పు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీకి పెద్ద చెంపదెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బీఐ ఈ బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్ని బాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బీఐని ఆదేశించింది. అదేవిధంగా, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. కానీ దానిని జూన్ 30 వరకు పొడిగించాలని ఎస్బీఐ కోరింది. నిర్దిత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చ వచ్చునని కంపెనీలు చట్టం(2013)లో 182 వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే, 2017 లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమల్లోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బండ్లలో 57 శాతం అంటే, రూ.5,271 కోట్లు బీజేపీకి వెళ్లాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 951 కోట్లు మాత్రమే దక్కాయి. అంటే పథకంలో ఉన్న మొగ్గను సూచిస్తుంది. రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచటం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే, బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనక దాగి ఉండే అవకాశాలు ఉంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే, ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రో కో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్లు పారదర్శకతకు మసి పూస్తాయని గతంలో ఈ కేసు విచారణ సందర్భంగా ఆయన ఉటంకించారు. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షం ప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థిక వేత్తలు సందేహాలు వ్యక్తం చేయడం ఈ సందర్భంగా మన గుర్తించుకోవాలి. కార్పొరేట్ చందాల పై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే, అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనక ఉండేటటువంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారెంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి,రాజకీయ పార్టీలు కార్యకర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. ప్రస్తుతం అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దటం తక్షణావసరం. అందుకే ఓటర్లందరూ విద్యావంతులై ఆలోచించాలి. అవినీతికి కళ్లెం పడుతున్న ప్రభుత్వాలను కూల్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి.

# కాలుష్యంతోనే ఉష్ణోగ్రతలు

మార్చి మొదలైందో లేదో అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. పలు చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటలు దాటిన తర్వాత బయట అడుగుపెట్టేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత బయటకు వస్తున్నారు. మిగతా సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. గతేడాది మార్చి నెలతో పోల్చితే ఈ ఏడాది ఇదే నెలలో ఎండలు పెరగనున్నాయి. గతేడాది మార్చి నెలలో 36 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి పెరిగే అవకాశం వుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లేవారు తెల్లవారుజామున పనికి వెళ్తున్నారు. ఉపాధి పనికి కూడా ఉదయాన్నే వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అటకెక్కించిన కూలర్లను కిందికి దించుతున్నారు. కొందరు కూలర్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు. మరికొందరు ఎసిలు, ఫ్యాన్లు, కూలర్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. మధ్యాహ్నం కూల్‌డ్రింక్ షాపులు, చెరుకురసం, పళ్ల రసాలు, కొబ్బరి బోండాల దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తున్నది. ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానియాలను ఆశ్రయిస్తున్నారు. ఎండకు తాళలేక చిరువ్యాపారులు మధ్యాహ్నం కాకముందే ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్చిలోనే ఇంత ఉక్కపోతగా ఉంటే మరి ఏప్రిల్, మే నెలలో మన పరిస్థితి ఏంటి?ఈ విధంగా రోజు రోజుకు వడగాళ్లు పెరగడానికి కారణం ఏమిటి అని పరిశీలిస్తే భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మన దేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు, అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పని చేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరో సాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. తీవ్రమైన వేడి, పొడి గాలుల కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడం వల్ల బ్లీచ్డ్ పగడాలు, తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, ఎడారి కరణ కారణంగా వాతావరణంలో మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం, తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచు పలకలు ద్రవీకరణ చెందడం ఇవన్నీ కూడా పర్యావరణ మార్పుల వల్ల



వస్తున్నాయి. రానున్న రోజులలో మన దేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బందిపడుతుందని వాతావరణ మార్పులపై అంతర ప్రభుత్వాల సంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారత దేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి, పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండా కాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. 1981–1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011– 2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్రవడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15% పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్లపెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువులో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణ తాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం వుంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి, రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల, మొబైల్ వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమై భూమిపై కార్బన్‌డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై ఓజోన్‌పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతు న్నాయి. వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి. ఉష్ణోగ్రతలకు అనుగుణంగా నీరు తాగాలి. ముఖ్యంగా బిపి, మధుమేహ బాధితులు జాగ్రత్త వహించాలి. ప్రతి ఒక్కరూ రోజుకు ఆరు లీటర్ల నీరు తాగాలి. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయటకు రాకూడదు. డీహైడ్రేషన్, విరేచనాలు అయితే నీటిలో ఒఆర్ఎస్ పొడి కలిపి తాగాలి. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే సమీపంలోని వైద్యులను సంప్రదించాలి.

# ప్రజారోగ్యానికి వరం టీకా ఔషధం

16 మార్చి 1995న దేశవ్యాప్తంగా 'జోనస్ సాల్క్' కనుగొన్న పోలియో టీకాలను భారత చిన్నారులు అందరికీ ఉద్యమం వలె అందించే 'ఓరల్ పల్స్ పోలియో డ్రైవ్' ప్రారంభమైంది. భారతదేశ ప్రజారోగ్య చరిత్రలో అత్యంత ప్రధానమైన మైలురాయికి గుర్తుగా ప్రతియేట 16 మార్చిన 'జాతీయ వ్యాక్సినేషన్ దినం (నేషనల్ వ్యాక్సినేషన్ లేదా ఇమ్యునైజేషన్ డే)'ను పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ టీకా దినం–2024 నినాదంగా 'టీకా అందరికీ రక్షణనిస్తుంది (వ్యాక్సిన్ వర్క్ ఫర్ ఆల్)' అనబడే అంశాన్ని తీసుకొని, టీకాలకు భయపడే వారితో పాటు టీకాలను వ్యతిరేకించే వారిని కూడా టీకా పరిధిలోకి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలు ప్రమాదకర వ్యాధులను జీవితకాలం నిరోధించడానికి, ప్రజారోగ్య పరిరక్షణకు, ఆరోగ్య నియంత్రణకు, ప్రాణాలు కాపాడటానికి టీకాలే దివ్య ఔషధాలని ఐరాస – డబ్ల్యూహెచ్ఓ పిలుపునిస్తున్నది. టీకాలతో ఆరోగ్య, ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు కూడా కలుగుతాయని, వ్యాధులు సోకకుండా నాటి నేటి వరకు భారతీయుల ఆరోగ్య కవచంగా నవజాత శిశువు నుండే వయోవృద్ధుల వరకు టీకాలు పలు రోగాల పట్ల వ్యాధినిరోధకశక్తిని పెంపొందించడం, జీవితకాలం వ్యాధులు సోకకుండా కట్టడి చేయడం చూస్తున్నాం. గత మూడేళ్లుగా ప్రపంచ మానవాళిని పట్టి పీడిస్తున్న కోవిడ్–19 వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తగా టీకాలు మానవ జాతికి వరాలుగా ఆవిష్కరించబడ్డాయి. 'టీకా పితామహుడి'గా పేరుగాంచిన 'ఎడ్వర్డ్ జెన్నర్' స్మాల్‌ఫాక్స్‌కు తొలిసారి టీకా కనుగొన్నారు. 'లూయిస్ పాశ్చర్' పరిశోధనల్లో కలరా, ఆన్‌త్రాక్స్ టీకాలు కనుగొనుటలో చురుకైన పాత్రను పోషించారు. ఇండియాలో 19వ శతాబ్దం నుంచి టీకాల ఆవిష్కరణలు జరుగుతున్నాయి. 1940లో పెద్ద ఎత్తున టీకాల ఉద్యమం మ్నొదలైంది. 1960లో యం.యం.ఆర్ (మీసిల్స్, మంప్స్, రుబెల్లా) టీకా, 1972లో ఏకంగా 'స్మాల్‌ఫాక్స్' నిర్మూలన చేయడం చూశాం. గత అర్థశతాబ్దంగా ఇండియాలో ట్యుబర్క్యులోసిస్(టిబి) సోకకుండా బిసిజి (బాసిల్లే కాల్మెట్–గ్యురిన్) టీకాను తొలిసారి ప్రారంభించారు. టైఫాయిడ్–డిప్తీరియాలు రాకుండా 1978లో టీకాలను ప్రవేశ పెట్టారు. 'ప్రపంచ ఇమ్యునైజేషన్ డే'ను 10 నవంబర్‌న విశ్వ మానవాళి సమైక్యంగా నిర్వహించుకుంటు న్నాం. 1985లో దేశవ్యాప్తంగా 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (యూపిఐ)'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. పోలియో, టెటనస్, రుబెల్లా, మెనిన్‌జైటిస్, డిప్తీరియా, న్యుమోనియా, పెర్ట్యుసిస్, మీసిల్స్, మంప్స్, టిబి, హెపటైటిస్–బిలతో (5 ఏండ్ల లోపు పిల్లలకు) పాటు నేడు కరోనా లాంటి భయంకర వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయి.




తక్షణావసరంగా 12 ఏండ్లు దాటిన పిల్లలకు కూడా కరోనా టీకాలు 16 మార్చి 2022 నుంచి అందుబాటులోకి వచ్చాయి. 'మిషన్ ఇంద్రధనుష్' గొడుగు కింద 2014 డిసెంబర్ నుంచి సార్వత్రిక టీకా పరిధిలోకి మహిళలు, పిల్లలను చేర్చి వ్యాక్సినేషన్ వసతులను ఇళ్ల వద్దనే వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా 2030 నాటికి టీకాల కొరతతో పిల్లల మరణాలను ఆసాంతం కట్టడి చేయడానికి ప్రణాళికలు వేస్తున్నారు. వ్యాక్సినేషన్‌తోనే రోగాలకు అడ్డుకట్ట వేయగలమని, టీకా పట్ల వ్యతిరేకంగా ఉన్న అమాయక జనులను కూడా టీకాల పరిధిలోని తేవడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. టీకాలు ప్రాణాలు కాపాడుతాయి, టీకా భయంతో తీసుకోని యెడల ప్రాణాపాయం కలగవచ్చని నేటి సమాజం ప్రచారం చేయాలి. 2019 డిసెంబర్‌లో చైనా, వూహాన్ నగరంలో బయట పడిన బాంబు లాంటి కరోనా వైరస్ భారతదేశంలో 30 జనవరి 2020న తొలి కరోనా కేసు రూపంలో బయట పడింది. కరోనా అలల తీవ్రత, అధిక వైరస్ వ్యాప్తి రేటు, ఔషధాల కొరత, ఆసుపత్రుల్లో పడకల/వెంటిలేటర్ల/ఆక్సీజన్ సిలిండర్ల కొరత, వలసల వెతలు,విద్యాలయాల మూసివేత, లాక్‌డౌన్‌లతో ఆర్థిక సంక్షోభాలు, ఉద్యోగ ఉపాధుల కోతలు, ప్రగతిరథానికి బ్రేకులు, టీకాలకు వ్యతిరేకించే జనాలు, వైద్యఆరోగ్య లోసుగులు, రవాణ ఇక్కట్లు, గ్రామీణుల వ్యథలు, ప్రజాపంపిణీ వ్యవస్థల అవస్థలు, కోవిడ్–19 అనంతర రుగ్మతలు, టీకా కోరతలు లాంటి అనేక సమస్యలు ప్రపంచ మానవాళి మెడకు చుట్టుకున్నాయి. 16 జనవరి 2021న ప్రారంభమైన కోవిడ్–19 టీకా ఉద్యమం ద్వారా మార్చి 2023 నాటికి 2.2 బిలియన్ల డోసులు అందించారు. దేశంలో 95 శాతం 12 ఏండ్లు దాటిన ప్రజలకు కనీసం ఒక డోసు, 88 శాతం అర్హతగల ప్రజలకు రెండు డోసులు, 2.3 కోట్లకు పైగా ప్రజలకు బూస్టర్ డోసుల కోవిడ్–19 టీకాలు అందడం ఓ మహత్తర సాఫల్యతగా చెప్పవచ్చు. సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసిన "కోవిషీల్డ్ టీకాలు", భారత్ బయోటెక్ తయారు చేసిన "కోవాక్సీన్ టీకాలు", డా: రెడ్డి ల్యాబ్స్ తయారు చేసిన "స్పుత్నిక్–వి కోవిడ్–19 టీకాలను" దేశ ప్రజలు తీసుకున్నారని మనకు తెలుసు. వ్యాధుల నివారణ, ప్రజారోగ్య పరిరక్షణ, ఆర్థిక సామాజిక వెసులుబాటు లాంటి పలు ప్రధాన ప్రయోజనాలు కలిగిన టీకా ఉద్యమం విజయవంతం కావడానికి చేయూత ఇవ్వవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నది. టీకాలను సకాలంలో తయారు చేసిన పరిశోధకులు, ఆవిష్కరించిన శాస్త్రవేత్తలు, అందిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది, సహకరించిన ప్రభుత్వ యంత్రాంగాలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు సమర్పించాల్సిన బాధ్యత ప్రజల మీద ఉన్నది. మన పిల్లలకు సకాలంలో అర్హతగల టీకాలను అందించాల్సిన కనీస కర్తవ్యం తల్లితండ్రులు, కుటుంబ పెద్దల మీద ఉన్నది. వ్యాధి సోకకుండా ముందే జాగ్రత్త పడదాం. 'చికిత్స కన్న నివారణ మిన్న' అని ప్రచారం చేద్దాం.

## మైనింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం..?

### - యధేచ్ఛగా మొరం అక్రమంగా తరలింపు




**వాస్తవ నేస్తం,ముధోల్:** మండల కేంద్రంలో బుధవారం మిట్ట మధ్యాహ్నం అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజుల నుండి అక్రమమురం వ్యాపారం యధేచ్ఛగా కొనసాగుతోంది. ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం మాఫియా కు అధికారుల అండదండలు ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మైనింగ్ శాఖ పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉంది. రాత్రింబవళ్లు అక్రమ మొరం వ్యాపారం నడుస్తున్న పట్టించుకునే వారేలేరని స్థానికులు వాపోతున్నారు. ఇట్టి విషయమై మైనింగ్ అధికారిని చరవాణి ద్వారా ప్రయత్నించగా ఆయన స్పందించపోవడం అనుమానాలకు తావిస్తోంది. అక్రమ మొరం వ్యాపారాన్ని అధికారులు అడ్డుకట్ట వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## స్టూడెంట్ లకు సహజ నైపుణ్య పరీక్ష





**వాస్తవ నేస్తం,కోదాడ:** ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఖేలో ఇండియా రేసింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ ఆధ్వర్యంలో సహజ నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలను సీనియర్ కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలు జీవితంలో భాగం అన్నారు. ఈ యొక్క ఒక కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జాతీయ కబడ్డీ క్రీడాకారులు నామా నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ.. ఇటువంటి క్రీడా కార్యక్రమాలు చేయడం క్రీడాకారుల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఉపయోగపడతాయన్నారు. ఎస్సార్ ప్రైమ్ స్కూల్ జోనల్ ఇంచార్జ్ రణధీర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు జీవితంలో క్రీడలు ఎంతో గానో ఉపయోగపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మునీర్, ఏవో రఫీ, పిఈటి సతీష్, సైదులు ప్రేమ్, స్వరూప, లక్ష్మణ్, కుమారి, సైదాబీ, శ్రావణి, సురేష్ కుమార్, ఆంజనేయులు, మస్తాన్, శివ ప్రసాద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు




**వాస్తవ నేస్తం,కోటగిరి:** కల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పిఆర్టియు పోతంగల్ మండల శాఖ వారు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎవ్వరు కూడా పరీక్షలు గురించి భయాందోళన చెందవద్దని, కష్టపడి చదవి మంచి మార్కులు సాధించాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొనిరావాలని అన్నారు. 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకి నగదు బహుమతి ఇస్తామని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, సత్యనారా యణ, సదానంద్, శ్యామ్, గంగన్ కుమార్, హనుమండ్లు, విజయకుమార్, భీంరావ్, వెంకటి, సంధ్యారాణి,,మైయురి, దుర్గారావు కరేగావ్, వెంకట్ పిఆర్టియు పోతంగల్ ప్రెసిడెంట్, ప్రశాంత్ కిరణ్ బాబు, బాలకృష్ణ రావు, సుంకిని హెచ్.యం గ్రామప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** సదాశివపేట మండల పరిధిలోని సిద్దాపూర్ కాలనీలో మంగళవారం మహిళ దినోత్సవ సందర్భంగా కాలినివాసులు మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సదాశివపేట సబ్ రిజిస్టర్ ఎండి హమీద్, కౌన్సిలర్ ఇలియాస్ షరీఫ్ మహిళ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్టర్, వార్డ్ కౌన్సిలర్ ఇదే షరీఫ్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మహిళా మణులు అన్నిటిలోనూ ముందు ఉంటున్నారని ఒక ఇల్లు చక్కదిద్దడానికి మహిళ ఎంత అవసరమో దేశాన్ని రాజ్యాన్ని చక్కదిద్దడానికి మహిళ ఎంత అవసరమని అన్నారు. భారత రాష్ట్రపతి కూడా ఒక మహిళను అని ఆయన అన్నారు. ఒక ఝాన్సీ లక్ష్మీబాయి, ఒక మదర్ తెరిస్సా, ఒక భారత ప్రధాని ఇందిరా గాంధీ, ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది మహిళలు ఉన్నత స్థానాలు కలిగినవారే అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా కి ధన్యవాదాలు తెలిపిన గాజుల రాకేష్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17 ను ఇకపై కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించేందుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కేంద్ర హోం మరియు సహకార శాఖ మంత్రి అమిత్ షా ను, బోథ్ అసెంబ్లీ యువమోర్చా ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ గాజుల రాకేష్ ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయు లందరికీ సరైన గౌరవం దక్కిందని, ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు సెప్టెంబర్ 17 ప్రాధాన్యత, హైదరాబాద్ సంస్థాన విమోచన పోరాటం గురించి తెలిసేందుకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు



**వాస్తవ నేస్తం,కుంటాల:** స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. కుంటాల మండలంలోని ఓల గ్రామానికి చెందిన మహమ్మద్ బషీర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో తనతో చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు మరణం పట్ల తోటి స్నేహితులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తమని వదిలి వెళ్ళటాన్ని జీర్ణించుకోలేకపోయారు. అందరూ కలిసి బుధవారం రూ.లక్ష 16 వేల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.

## వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

**ఆర్ఎంపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.సాగర్**

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు మధ్యాహ్నం పూట ఎండలో తిరగకుండా నీడ పట్టున ఉండాలని ఆర్ఎంపీ ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ అన్నారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వలన తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏదైనా పనులు ఉన్నట్లయితే ఉదయం, సాయంత్రం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత అధికమవడంతో వృద్ధులు పిల్లలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రెండు నుంచి ఐదు లీటర్ల వరకు ప్రతి ఒక్కరూ రోజుకు చొప్పున కచ్చితంగా మంచినీరు తాగాలని సూచించారు. కూల్ డ్రింకులు, శీతల పానీయాలు తాగి జీవితాలను రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలన్నారు. ఎండల తీవ్రత అధికమవడంతో ఎండల్లో తిరిగే వారిలో రియాడ్రేషన్ ఏర్పడి సన్ స్ట్రోక్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సాధ్యమైనంత మట్టుకు ఉదయం సాయంత్రం పూటల్లో పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. సన్ స్ట్రోక్ బారిన పడిన బాధితులకు నిర్లక్ష్యం చేయకుండా ఆస్పత్రులకు తీసుకువెళ్లి వైద్యం చేయించాలని సూచించారు. ప్రథమ చికిత్సలో భాగంగా ఓఆర్ఎస్ వాటర్ ను విధిగా తాగిస్తూ ఉండవలెను జ్వరం వాంతులు విరేచనాలు ఉన్నట్లయితే ప్రథమ చికిత్స నిర్వహించి ఆసుపత్రులకు పంపి వైద్యం అందేలా చూడాలన్నారు. వ్యవసాయ పనులకు బిజినెస్ పనులకు వెళ్లేవారు ఉదయం సాయంత్రం పూటనే విధులు నిర్వహించుకోవాలని సూచించారు.

## అధైర్య పడకండి..మీ కుటుంబానికి అండగా నేను ఉంటా

**మొహన్ రావ్ ప్రజా ట్రస్ట్ ఛైర్మెన్ భోస్లే మోహన్ రావ్ పటేల్**



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని వటోలి గ్రామానికి చెందిన ఎగ్గం పెద్ద భూమన్న, ఎగ్గం నడిపి సాయన్న ఇండ్లు షాట్ సర్క్యూట్ కారణంగా ఇళ్లు దగ్ధం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భోస్లే మోహన్ రావ్ పటేల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. కుటుంబానికి తక్షణ సాయం కింద నిత్యావసర సరుకులు కొంత నగదు అందించారు. ఎగ్గం పెద్ద భూమన్న ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారికి తాత్కాలింగా ఉండడానికి మోహన్ రావ్ పాటెల్ ప్రజా ట్రస్ట్ఆధ్వర్యంలో తక్షణమే రేకుల షెడ్డునిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని మన్మద్ గ్రామ శివారులోని సుద్దవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు గా ఎస్సై రాజు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించి ట్రాక్టర్ ను పట్టుకొని తహసీల్దార్ కు అప్పగించినట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీజేపీకి గజకేసరి యోగం

**న్యూఢిల్లీ :** 300 కు పైచిలుకు స్థానాల్లో విజయం సాధించి.. మూడోసారి అధికారంలోకి వస్తాం. " ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి మొదలు పెడితే జేపీ నడ్డా వరకు ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నారు. ఇక స్థానికంగా ఉన్న నాయకుల మాటలకైతే ఇక లెక్కేలేదు. నిజంగా బిజెపి 300 కు మించి పార్లమెంటు స్థానాల్లో విజయం సాధిస్తుందా? ఆ పార్టీలో ఆ స్థాయిలో ఆత్మవిశ్వాసానికి కారణం ఏంటి? క్షేత్రస్థాయిలో బిజెపికి అంత సానుకూల పవనాలు ఉన్నాయా? అనే ప్రశ్నలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఎలాగైనా మాట్లాడుతారు. ఎందుకంటే అలా మాట్లాడకపోతే ప్రజలు తమకు ఓట్లు వేయరని నాయకుల నమ్మకం. ఈసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తామని చెబుతున్న బిజెపికి సంబంధించిన జాతకాన్ని ఒకసారి పరిశీలిస్తే.. భారతీయ జనతా పార్టీ ఏప్రిల్ 6 1980 ఉదయం 11: 45 నిమిషాలకు ఏర్పాటయింది.బిజెపి ఏర్పాటు నాటి సమయాన్ని బట్టి.. ఆ పార్టీకి సంబంధించిన రాశి, ఇతర గ్రహబలాలు మొదటి నుంచి ఒకింత ఆసక్తికరంగానే ఉన్నాయి. ఈ పార్టీ గెలుపు, ఓటములను తారుమారు చేయగలదు. ఈసారి ఎన్నికల్లో కూడా బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయనే చెబుతున్నారు. బిజెపి జన్మ నక్షత్రం విభాగంలో లగ్నం, వారసుడు ఇద్దరు నాలుగో ఇంట్లో ఉన్నారు. ఇలా ఉంటే అది మతపరమైన వ్యవహారాలకు సూచిక. ప్రస్తుతం బిజెపి మతపరమైన వ్యవహారాలతోనే ప్రయోజనం పొందుతోంది. దీనివల్ల ఒక సెక్షన్ ప్రజల నుంచి దానికి ఆదరణ లభిస్తోందని జ్యోతిష్య శాస్త్ర నిపుణులు చెబుతున్నారు.. అయోధ్య రామ మందిర నిర్మాణం, ద్వారక అభివృద్ధి వంటి అంశాలను ఎన్నికల్లో బిజెపి ఉపయోగించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటివల్ల బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని జ్యోతిష్య నిపుణులు అంచనా వేస్తున్నారు.. మరోవైపు ఫిబ్రవరి 16న బీజేపీకి చంద్రుని ప్రధాన కాలంలో బుధుడు ఉపకారిగా ప్రవేశించడంతో గజకేసరి యోగం కలిగింది.గజకేసరి యోగం వల్ల పార్టీకి విజయం లభిస్తుందని తెలుస్తోంది. దీనివల్ల బిజెపి మరోసారి అధికారాన్ని దక్కించుకునే అవకాశం ఉందని, గెలుపు కోసం అది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుందని, ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొనే పనులు చేపడుతుందని జ్యోతిష్య శాస్త్ర నిపుణులు అంటున్నారు.


# బీర్ తాగుతున్నారా?



నేటి కాలంలో ప్రతి ఒక్కరూ రోజంతా ఏదో ఒత్తిడితో ఉంటున్నారు. ఉద్యోగులు, వ్యాపారులతో పాటు యూత్ కూడా కొన్ని విషయాల్లో టెన్షన్ పడుతున్నారు. దీంతో అప్పుడప్పుడు రిలాక్స్ కోసం ఫ్రెండ్స్ తో కలిసి మందేసి చిందేయాలని అనుకుంటారు. ఈ క్రమంలో ఎక్కువగా చల్లటి బీర్ తాగడానికి ఎక్కువగా ఇంట్రెస్ట్ పెడుతారు. బీర్ అనగానే చాలా మంది ఏదో తెలియని ఉత్సాహం. ఓ వైపు బాడీని కూల్ చేయడంతో పాటు మరోవైపు మత్తెక్కించే బీర్ తాగడం వల్ల ఎంజాయ్ చేస్తామని చాలా మంది పేర్కొంటారు. అయితే బీర్ తాగేటప్పుడు కొందరు ఫుడ్ విషయంలో ఈ తప్పులు చేస్తారు. దీంతో మానసికోల్లాసం అటుంచి కొత్త రోగాలు వస్తాయని అంటారు. ఇంతకీ అసలు విషయమేంటంటే? చల్లటీ బీర్ తాగేటప్పుడు వాటికి మంచింగ్ కోసం స్పైస్ ఫుడ్ ఉండాలని కోరుకుంటారు. దీంతో చికెన్, రోస్టెడ్ ఫుడ్ ఉండేవి తీసుకుంటారు. అంతేకాకుండా మాంసాహారం తీసుకోవడం వల్ల మంచి ఎనర్జీ ఉంటుందని భావించి ఎక్కువగా వాటికే ప్రిఫరెన్స్ చేస్తారు. అయితే ఇవి తాత్కాలికంగా మంచి రుచిని అందిస్తాయి. దీర్ఘకాలికంగా వీటితో అనర్థాలే అని గుర్తుంచుకోవాలి. ఎందుకంటే బీర్ తాగడం వల్ల శరీరం డీ హైడ్రేషన్ కు గురవుతుంది. ఇలాంటి సమయంలో స్పైస్ ఫుడ్ తీసుకోవడం డైజేషన్ సమస్యలు వచ్చి అనారోగ్యానికి గురవుతారు. ఈ నేపథ్యంలో అసలు బీర్ తాగేటప్పుడు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలి? అనే సందేహం ఉంటుంది. బీర్ లో ఎక్కువగా సోడియం ఉటుంది. దీనికి విరుద్ధమైన ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. అంటే ఫ్రూట్స్ తో పాటు ఫైబర్ ఎక్కువగా ఉన్న పదార్థాలు తీసుకోవడం మంచిదని అంటున్నారు. ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్ తో పాటు లైట్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఎలాంటి జీర్ణ క్రియ సమస్యలు ఉండవు. అందువల్ల బీర్ తాగే వారు ఫుడ్ విషయంలో ఎలాంటి పొరపాటు చేయకుండా జాగ్రత్తగా ఉండాలి. ఇక కొందరు బీర్ తాగేటప్పుడు అస్సలు ఫుడ్ తీసుకోరు. కానీ ఇది చాలా ప్రమాదం. ఎలాంటి ఆల్కహాల్ తీసుకున్నా లైట్ ఫుడ్ తప్పనసరి తీసుకోవాలి. దీంతో శరీరంలోని జీర్ణక్రియ సమతుల్యమై ఆల్కహాల్ ఎఫెక్ట్ శరీరంపై పడకుండా ఉంటుంది. లేకుంటే అల్కహాల్ ఎక్కువై శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇది రాను రాను కిడ్నీలను నాశనం చేసే స్థాయికి వెళ్తుంది. అందువల్ల మానసికోల్లాసానికి మోతాదు ఆల్కహాల్ మంచిదే అయినా ఫుడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

# కర్బూజ.. తింటే భాగ్యం..
# ఒంటికి సౌఖ్యం..

ఎండలు మండిపోతున్నాయి. మార్చిలోనే మే నెలను గుర్తుకు తెస్తున్నాయి. మున్ముందు రోజుల్లో ఎండలు మరింత మండిపోతాయని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ ఎండలకు భయపడి చాలామంది బయటకు వెళ్లరు. మరి అత్యవసరమైన పని ఉన్నవాళ్లు కచ్చితంగా వెళ్లాల్సిందే. అలాంటివారు ఎండలకు ఊరికే నీరసపడిపోతారు. చెమట రూపంలో శరీరంలో లవణాలను కోల్పోతారు. ఇలాంటప్పుడు శరీరానికి శక్తి కావాల్సి ఉంటుంది. ఆ శక్తిని భర్తీ చేయడానికి ఎన్నో పండ్లు ఉన్నాయి. అలాంటి పండ్లల్లో.. కర్బూజ ముఖ్యమైనది. ఇది ఎండాకాలంలో ఎక్కువగా లభిస్తుంది.



ఆఫ్రికాలో పుట్టింది:వాస్తవానికి కర్బూజ పండును తర్బూజ అని కూడా పిలుస్తారు. ఈ పండు ఆఫ్రికా ఖండంలో పుట్టింది. ఆ తర్వాత మధ్యధరా దేశాల మీదుగా ఐరోపా, దక్షిణాఫ్రికా, ఆసియా దేశాలకు విస్తరించింది. ఈ పండును పశ్చిమ ఆఫ్రికాలో విస్తారంగా సాగు చేస్తారు. అయితే అక్కడి ప్రజలు పండుగ విత్తనాల కోసం సాగు చేయడం విశేషం. అయితే ఈ పండు మొదట్లో ఈ స్థాయిలో తీయగా ఉండేది కాదట. కొంచెం చేదుగా ఉండేదట. దీనిని అనేక రకాలుగా అభివృద్ధి చేసి తీపి రకాన్ని ఆవిష్కరించారట. ఇప్పుడు ఆ తీపి రకం విత్తనాల కాయలనే మనం తింటున్నాం. అందువల్లే కర్భూజ పండుకు వేసవిలో విపరీతమైన డిమాండ్ ఉంటుంది. కర్బూజ పండును ఈజిప్ట ప్రజలు నాలుగువేల సంవత్సరాల క్రితమే సాగు చేశారట. అక్కడి ప్రాచీన సమాధుల మీద ఉన్న చిత్రాల ఆధారంగా చరిత్రకారులు ఈ విషయాన్ని గుర్తించారు. మరణం తర్వాత తన పూర్వీకులు దాహం తీర్చుకోవడానికి ఈ పండ్లు ఉపకరిస్తాయని అక్కడి ప్రజలు నమ్మేవారట. గ్రీకు దేశస్తులు కర్బూజ కాయను పెపాన్ అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే కర్బూజ తొక్కలను తల మీద పెట్టి చికిత్స చేసేవారట. కర్భూజను శరీరానికి చల్లదనాన్ని కలిగించే ఆహారంగా గ్రీకు దేశస్థులు భావించే వారట. కర్బూజా కాయ ఈ 1856లో వివాదాలకు కూడా కారణమైంది. వాటర్ మెలన్ రాయట్.. తెలుగులో చెప్పాలంటే కర్బూజ దొమ్మి అనే ఘటన చోటు చేసుకుంది. అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి ఓ రైలు బయలుదేరింది. అది ఆ ఏడాది ఏప్రిల్ 15న పనామా రాజధానికి చేరుకుంది. అక్కడ దిగిన ఒక వ్యక్తి దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్ళాడు. ఓ కర్బూజ ముక్క తీసుకున్నాడు. డబ్బులు చెల్లించకపోవడంతో.. ఆ వ్యాపారి గట్టిగా అడిగాడు. దీంతో ఆ ప్రయాణికుడు తుపాకీ తీశాడు. ఆ వ్యాపారి కూడా అంతే ఆవేశంగా తన దగ్గర ఉన్న కత్తి తీసి దాడి చేయబోయాడు. దీంతో ఆ ఘటన చినికి చినికి గాలి వాన లాగా మారింది. చివరికి అమెరికన్ ప్రయాణికులు, స్థానికుల మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు. మరి కొంతమంది గాయపడ్డారు.కర్భూజ పండులో 92 శాతం నీరు ఉంటుంది. పండుగా తిన్నా, పండ్ల రసంగా తాగిన ఒకే రకమైన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇందులో విటమిన్ ఏ, సీ పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటి చూపును అవి మెరుగుపరుస్తాయి. జీర్ణ క్రియను పెంపొందిస్తాయి. కర్భూజా లో ఉండే లైకోపీన్ అనే ఆరోగ్యకరమైన కొవ్వును పెంపొందిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. ఇది రుచికి తియ్యగా ఉన్నప్పటికీ ఇందులో కేలరీలు, కొవ్వులు తక్కువగా ఉంటాయి. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుంది. లవణాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి వేసవికాలంలో దీనిని తరచూ తీసుకుంటే శరీరానికి నీరసం అనేది రాదు. ఇంకా కొన్ని అధ్యయనాల్లో ఇది క్యాన్సర్ ను కూడా నివారిస్తుందని తేలింది.

# ఈ డ్రింక్ తాగితే ఎక్కడా లేని శక్తి



మార్చిలోనే సూర్యుడు ప్రతాపం చూపిస్తున్నాడు. మండే ఎండతో మాడు పగలగొడుతున్నాడు. ఏదైనా పని మీద బయటకు వెళ్లి ఇంటికి వస్తే చాలు నీరసం ఆవహిస్తోంది. ఒంటినిండా చెమట పడుతోంది. ఇలాంటప్పుడు ఏం కాదని నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం ముంచుకొస్తుంది. ఈ క్రమంలో ఒంటికి సత్వర శక్తి ఇచ్చే పానీయం కావాలి. అలాంటి పానీయాలలో ముందు వరుసలో ఉండేది కొరియన్ మ్యాంగో మిల్క్ రెసిపీ. వాస్తవానికి ఇప్పుడు మ్యాంగో (మామిడి పండ్లు) సీజన్ కాకపోయినప్పటికీ.. సూపర్ మార్కెట్లో మామిడి పండ్లు లభిస్తూనే ఉన్నాయి. అలా లభించినప్పుడు కొన్ని మామిడి పండ్లను తీసుకొచ్చి ఫ్రిజ్లో పడేస్తే చాలాకాలం నిల్వ ఉంటాయి. మ్యాంగో మిల్క్ కంటే కొరియన్ మ్యాంగో మిల్క్ షేక్ విభిన్నమైన రుచి కలిగి ఉంటుంది. పైగా ఇందులో పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల శరీరానికి అవి సత్వర శక్తిని అందిస్తాయి. ఇంతకీ దీన్ని ఎలా తయారు చేయాలంటే.. ముందుగా పండిన మామిడికాయను తీసుకొని.. దానిని శుభ్రంగా కడగాలి. అనంతరం అందులో ఉన్న గుజ్జును తీసి మిక్సీ పట్టాలి. అలా మిక్సీ పడితే రసం బయటకు వస్తుంది. ఆ రసంలో ఐసు ముక్కలు, పాలను కలపాలి. తర్వాత నానబెట్టుకున్న సగ్గుబియ్యాన్ని మిక్సీలో పట్టాలి. అనంతరం మామిడి రసం, పాలు, ఐస్ మిశ్రమంలో సగ్గుబియ్యం మిక్స్ కలపాలి. ఇలా చేస్తే సూపర్ క్రిమి, స్మూత్ టెక్చర్ వస్తుంది. అయితే ఇందులో షుగర్ లెవెల్స్ అధికంగా ఉంటాయి. అలాంటప్పుడు డయాబెటిక్ ఉన్నవారు వైద్యుల సలహాల మేరకు తీసుకోవాలి. అలా తయారుచేసిన కొరియన్ మ్యాంగో మిల్క్ షేక్ ను ఫ్రిజ్ లో ఉంచి.. దానిపై కొన్ని డ్రైఫ్రూట్స్ వేసుకొని తాగితే భలే టేస్ట్ ఉంటుంది. ఎండాకాలంలో నీరసంగా ఉన్నప్పుడు ఈ మిల్క్ షేక్ తాగితే ఉపయుక్తంగా ఉంటుంది. శరీరం సత్వరమే రీఛార్జ్ అవుతుంది. దీనివల్ల పోయిన లవణాలను తిరిగి శరీరం పెంపొందించుకుంటుంది.. జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. మిల్క్ షేక్ లో ఉన్న ఫ్రక్టోజ్ సత్వరంగా శక్తిని ఇస్తుంది. అయితే ఈ మిల్క్ షేక్ ను డయాబెటిక్, ఇతర

# విటమిన్ డి ఎలా వస్తుంది?



శరీరానికి చాలా విటమిన్లు అవసరం. ఇక విటమిన్ డి న్యూరోట్రాన్స్ మీటర్ లా పనిచేస్తుంది. మెదడు నుంచి శరీరంలోని అన్ని అవయవాలకు సందేశాలను పంపిస్తుంది. ఇది హార్మోన్ల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. అయితే విటమిన్లు లోపిస్తే ఆరోగ్యం దెబ్బతినడమే కాదు శరీరంలోని డోపమైన్ స్థాయి ప్రభావితం అవుతుంది. డిప్రెషన్ వంటి వ్యాధుల బారిన కూడా పడుతారు. అయితే విటమిన్ డి మాత్రం ఎలాంటి ఖర్చు లేకుండానే వస్తుంది. దీని కోసం ఎండలో నిల్చుంటే చాలు. కేవలం సూర్యుని నుంచి వచ్చే ఎండను శరీరానికి తాకేలా చేస్తే సరిపోతుంది. ఇంతకీ ఏ సమయంలో కూర్చోవాలి. ఎంత సమయం కూర్చోవాలి? ఎప్పుడు కూర్చోవాలి? వంటి సందేహాలు చాలా మందిలో ఉంటాయి. మరి ఆ విషయాలను మీరు కూడా తెలుసుకోవాలి అనుకుంటే ఈ ఆర్టికల్ ను చదివేసేయండి. అయితే సూర్యుని ఎండ వల్ల విటమిన్ డి సప్లిమెంట్లను పొందవచ్చు. ఇక ఈ ఎండకోసం ప్రతిరోజు 10 నుంచి 30ని. సూర్యరశ్మిలో నిల్చోవాలి. ఇక ఎండలో ఎంత సేపు ఉండాలి అనేది వ్యక్తిని బట్టి ఉంటుంది. పరిస్థితిని బట్టి కూడా ఉంటుంది. సూర్యకాంతిలోనే విటమిన్ డి ఎక్కువగా లభిస్తుంది. అయితే ఇలా మీరు సూర్యరశ్మిలో ఉన్నప్పుడు మీ చర్మం రంగు మారే అవకాశం ఉంటుంది. ఈ కాంతే విటమిన్ డి కి మూలంగా ఉంటుంది. అయితే ఈ విటమిన్ డి పిల్లలు, శిశువులు పెద్దలు అందరికి కూడా ఒకేలా ఉంటుంది. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు ఉదయం వేడి ఎక్కువ ఉంటుంది. అందుకే ఉదయమే ఎండలో నిల్చోవాలి. ఈ ఎండలో మాత్రమే విటమిన్ డి వస్తుంది. ఇక ఈ విటమిన్ డి ఉదయం మాత్రమే వస్తుంది. అయితే ఎక్కువ సేపు కూడా ఎండలో నిల్చోకూడదు. దీని వల్ల చర్మానికి ఏవైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాదు ఒత్తిడి, సన్ ఇన్ఫెక్షన్లు, స్కిన్ క్యాన్సర్ లు కూడా వస్తుంటాయి. అందుకే ఎండలో ఉంటే సన్ స్కీన్ ను వాడడం మంచిది.

# బొప్పాయి, దానిమ్మ పండ్లు కలిపి తింటున్నారా..?



మామూలుగా వైద్యులు తరచూ తాజా పండ్లను తీసుకోవాలని చెబుతూ ఉంటారు. తాజా పండ్ల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయని, ఎన్నో రకాల సమస్యలకు చెక్ పెట్టవచ్చని చెబుతూ ఉంటారు. అటువంటి వాటిలో దానిమ్మ, బొప్పాయి కూడా ఒకటి. ఈ రెండు పళ్ళను చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరు కూడా ఇష్టపడుతూ ఉంటారు. కొందరు వీటిని విడివిడిగా తింటే మరికొందరు కలిపి తింటూ ఉంటారు. కాగా దానిమ్మలో ఎల్లాగిటానిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరంలో వాపు తగ్గుతుంది. ఎల్లాగిటానిన్ ఆక్సీకరణ మెదడు కణాలను ప్రోత్సహిస్తుంది. ఇది అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధి నుండి కూడా రక్షిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనత సమస్య లేకుండా చేస్తుంది. మొటిమలు, నల్లని మచ్చలను తొలగించడానికి సహాయపడుతుంది. అలాగే చుండ్రును తగ్గించి జుట్టు రాలకుండా ఒత్తుగా పెరిగేలా ప్రోత్సహిస్తుంది. వృద్ధాప్య లక్షణాలను ఆలస్యం చేస్తుంది.బొప్పాయి, దానిమ్మ పండును కలిపి తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. అదనంగా, ఇది అనేక రకాల వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. ఈ రెండు పండ్లు అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఎర్ర రక్త కణాలను ప్రోత్సహిస్తాయి. దీని వల్ల శరీరంలో రక్త కొరత ఉండదు. రక్తహీనత వంటి వ్యాధులను నివారించడంలో పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అంతే కాకుండా ఇమ్యూనిటీ బూస్టర్గా పనిచేస్తుంది. అదే సమయంలో మలబద్ధకం, ఊబకాయం సమస్యలను దూరం చేస్తుంది. ఉత్తమమైన విషయం ఏమిటంటే, ఈ రెండు పండ్లను కలిపి తినడం వల్ల శరీరంలోని మల్టీవిటమిన్ల లోపాన్ని తీరుస్తుంది. బొప్పాయి, దానిమ్మ పండును కలిపి తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. అదనంగా, ఇది అనేక రకాల వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. ఈ రెండు పండ్లు అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఎర్ర రక్త కణాలను ప్రోత్సహిస్తాయి. దీని వల్ల శరీరంలో రక్త కొరత ఉండదు. శరీరంలో రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి ఎటువంటి ఇన్ఫెక్షన్స్ రాకుండా ముఖ్యంగా ఈ సీజన్ లో కాపాడుతుంది. అలాగే రక్తపోటు నియంత్రణలో ఉండేలా చేస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు .నియంత్రణలో ఉండేలా చేస్తుంది. కాబట్టి ఈ జ్యూస్ ని వారంలో రెండు లేదా మూడు సార్లు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తే ఇప్పుడు చెప్పిన అన్ని రకాల ప్రయోజనాలను పొందవచ్చు.

# స్థానిక వార్తలు

# జలన్ కల్రాక్ చేతికి జెట్ ఎయిర్‌వేస్

**న్యూఢిల్లీ:** ఆర్థిక సమస్యలతో మూతపడిన జెట్ ఎయిర్‌వేస్ రుణపరిష్కార ప్రణాళికను దివాలా పరిష్కార అపీలేట్ ట్రిబ్యునల్(ఎన్‌సీఎల్ఏటీ) తాజాగా అనుమతించింది. జలన్ కల్రాక్ కన్సార్షియంకు కంపెనీ యాజమాన్యాన్ని బదిలీ చేసేందుకు ఎన్‌సీఎల్ఏటీ బెంచ్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బదిలీని 90 రోజుల్లోగా పూర్తిచేయవలసిందిగా జెట్ ఎయిర్‌వేస్ పర్యవేక్షణ కమిటీకి సూచించింది. దీంతోపాటు పెర్ఫార్మెన్స్ బ్యాంక్ గ్యారంటీగా జలన్ కల్రాక్ కన్సార్షియం(జేకేసీ) చెల్లించిన రూ. 150 కోట్లను సర్దుబాటు చేయమంటూ జెట్ ఎయిర్‌వేస్ రుణదాతలను ఎన్‌సీఎల్ఏటీ బెంచ్ ఆదేశించింది. జెట్ ఎయిర్‌వేస్ కొనుగోలుకి గతంలో విజయవంతమైన బిడ్డర్‌గా జేకేసీ నిలిచిన సంగతి తెలిసిందే. అయితే జెట్ ఎయిర్‌వేస్ రుణదాతలు, జేకేసీ మధ్య యాజమాన్య బదిలీపై తలెత్తిన న్యాయ వివాదాలు ఏడాదికాలంగా కొనసాగుతున్నాయి. ఇంతక్రితం కంపెనీ రుణదాతలు ఈ అంశంపై సుప్రీం కోర్టును ఆశ్రయించినప్పటికీ జోక్యం చేసుకునేందుకు తిరస్కరించింది. అంతేకాకుండా నిర్ణయాధికారాన్ని ఎన్‌సీఎల్ఏటీకి అప్పగించింది. ఆర్థిక సవాళ్లతో జెట్ ఎయిర్‌వేస్ సర్వీసులు 2019 ఏప్రిల్ నుంచి నిలిచిపోగా.. 2021లో జేకేసీ విజయవంత బిడ్డర్‌గా నిలిచింది. కాగా.. కోర్టు



అనుమతించిన రుణ పరిష్కార ప్రణాళిక(రూ. 350 కోట్ల ఆర్థిక మద్దతు)లో భాగంగా జెట్ ఎయిర్‌వేస్‌కు గతేడాది జలన్ కల్రాక్ కన్సార్షియం రూ. 100 కోట్ల పెట్టుబడులను సమకూర్చింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది(2024)లో కార్యకలాపాలను తిరిగి ప్రారంభించాలని జెట్ ఎయిర్‌వేస్ యోచిస్తోంది.

## చిన్న సూచీల విలవిల



ముంబయి : చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు బుడగల్లా పెరుగుతు న్నాయ ని.. అప్రమత్తంగా ఉండాలని సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బచ్ పేర్కొనడంతో స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మంగళవారం బిఎస్ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.31 శాతం, 2.11 శాతం చొప్పున నష్టపోయాయి. మార్చిలో ఇప్పటి వరకు స్మాల్ క్యాప్ సూచీ ఏకంగా 5 శాతం ప్రతికూలతను ఎదుర్కొంది. చిన్న, మధ్య స్థాయి కంపెనీ (ఎస్ఎమ్ఈ)ల విభాగంలో ధరల్లో అవకతవకలు సంకేతాలు కనిపిస్తున్నాయనీ బచ్ సోమవారం హెచ్చరించారు. నష్టభయం అధికంగా ఉండే ఈ విభాగంలో పెట్టుబడులు పెట్టే ముందు మదుపర్లు అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. దీంతో ఆ రంగం సూచీలపై ఒత్తిడి నెలకొంది. కాగా బిఎస్ఇ సెన్సెక్స్ 165 పాయింట్ల లాభంతో 73,668కి చేరింది. ఇంట్రాడేలో 73,342 %--% 74,4004 మధ్య కదలాడింది. నిఫ్టీ 3 పాయింట్ల లాభంతో 22,334 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టిసిఎస్, మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, రిలయన్స్ షేర్లు అధికంగా లాభపడగా.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఐటిసి, టాటా మోటార్స్, నెస్లే ఇండియా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.

## 5జీ సేవలకు సరిపడా స్పెక్ట్రమ్ ఉంది




**ముంబయి:** తమ 4జీ నెట్‌వర్క్ వినియోగదార్లందరినీ 5జీ సేవల్లోకి మార్చడానికి తగినంత స్పెక్ట్రమ్ తమకు అందుబాటులో ఉందని వొడాఫోన్ ఐడియా పేర్కొంది. డిసెంబరు 31 నాటికి కంపెనీకి 4జీ వినియోగదార్లు 12.56 కోట్లుగా ఉన్నారు. మొత్తం వినియోగదార్ల సంఖ్యలో వీరు 58 శాతానికి సమానం. 2022లో జరిగిన స్పెక్ట్రమ్ వేలంలో వొడాఫోన్ ఐడియా 1800, 2100, 2500, 3300 మెగాహెర్ట్జ్, 26 గిగాహెర్ట్జ్ బ్యాండ్‌లలో మొత్తం 6228 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్‌ను రూ.18800 కోట్లకు కొనుగోలు చేసింది. జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ఇప్పటికే 5జీ నెట్‌వర్క్ అమలులో ఎంచదగ్గరీతిలో ముందడుగు వేయగా.. వొడాఫోన్ ఐడియా ఇంకా అడుగులు వేసే దశలోనే ఉంది. 'భవిష్యత్తు అవసరాలకు సరిపడా 5జీ స్పెక్ట్రమ్ ఉంద'ని ఇన్వెస్టర్ ప్రెజెంటేషన్‌లో మంగళవారం వొడాఫోన్ ఐడియా తెలిపింది. 'నిధుల సమీకరణ పూర్తయ్యాక 5జీ సేవల అమలుకు 6-7 నెలల సమయం పట్టొచ్చ'ని జనవరిలో ఫలితాల అనంతరం కాన్ఫరెన్స్ కాల్‌లో కంపెనీ పేర్కొంది. రూ.45000 కోట్ల నిధుల సమీకరణకు ఫిబ్రవరి 27న కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిన విషయం విదితమే. నిధుల సమీకరణకు వాటాదార్ల అనుమతి కోరేందుకు ఏప్రిల్ 2న సమావేశాన్ని నిర్వహించే అవకాశం ఉంది.

## జన ఔషధి కేంద్రాలకు సిడ్బీ నుంచి రుణాలు




జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించడానికి ఫార్మాస్యూటికల్ అండ్ మెడికల్ డివైజెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (పీఎంబీఐ)తో సిడ్బీ (స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) ఒప్పందం కుదుర్చుకుంది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ పర్యవేక్షణలో జన ఔషధి కేంద్రాలు పనిచేస్తున్నాయి. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన (పీఎంబీజేపీ) పథకం కింద జనరిక్ ఔషధాలను తక్కువ ధరలో జన ఔషధి కేంద్రాలు విక్రయిస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 10,624 జన ఔషధి కేంద్రాలు ఉండగా, వచ్చే రెండేళ్లలో మరో 15,000 కేంద్రాలు ప్రారంభించాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో జన ఔషధి కేంద్రాలకు నిర్వహణ నిధులు అందించటానికి సిడ్బీ ముందుకు వచ్చింది. దీనికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిడ్బీ సీఎండీ ఎస్.రామన్ వివరించారు. హామీ లేని రుణం లభిస్తుంది.. కేంద్ర మంత్రి మాండవీయ: జన్‌ఔషధి కేంద్రాల నిర్వాహకులు ఎలాంటి హామీ, పూచీకత్తు సమర్పించకుండానే సిడ్బీ రుణం పొందొచ్చని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను తీసుకొచ్చారు. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించేందుకు/ఇప్పటికే ఉన్న వ్యాపారాల విస్తరణకు ఈ పథకం ఉపయోగపడుతుందని మంత్రి వెల్లడించారు. నిర్వహణ మూలధనం లేదా దీర్ఘకాలిక రుణానికి అవసరమయ్యే హామీని క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ) ఇస్తుంది. మారుమూల, కొండ ప్రాంతాల్లోనూ జన్‌ఔషధి కేంద్రాలను తెరిచేలా ప్రోత్సహించేందుకు అదనపు రుణ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తోందని మంత్రి వివరించారు.

## హైదరాబాద్‌లో యాక్స్‌ట్రియా కేంద్రం విస్తరణ




జీవశాస్త్ర రంగంలోని సంస్థలకు క్లౌడ్ సాఫ్ట్‌వేర్, డేటా అనలిటిక్స్ సేవలను అందించే యాక్స్‌ట్రియా హైదరాబాద్‌లోని తన ఇన్నోవేషన్ కేంద్రాన్ని విస్తరించింది. అమెరికాకు చెందిన ఈ సంస్థకు ఇది తొమ్మిదో గ్లోబల్ ఇన్నోవేషన్ కేంద్రం. కృత్రిమ మేధ, జనరేటివ్ ఏఐ ఆధారిత సేవలను అందించడం ద్వారా లైఫ్ సైన్సెస్ సంస్థలకు మెరుగైన ఫలితాలు అందించేందుకు హైదరాబాద్ కేంద్రం తోడ్పడనుంది. దాదాపు 76 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సంస్థకు దేశంలో అతి పెద్దది. కార్యాలయాన్ని విస్తరించడం ద్వారా ఇక్కడి నిపుణులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు వీలవుతుందని సంస్థ ప్రెసిడెంట్, సీఈఓ జస్విందర్ చద్దా అన్నారు. లైఫ్‌సైన్సెస్ రంగంలోని సంస్థల ఆవిష్కరణలకు ఇది తోడ్పాటు అందిస్తుందన్నారు. డేటా సైన్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డేటా ఇంజినీరింగ్ నిపుణులను నియమించుకోనున్నట్లు తెలిపారు. నోయిడా, పుణె, హైదరాబాద్‌లలో సంస్థను విస్తరించిన నేపథ్యంలో, రానున్న 9-12 నెలల్లో 800 మంది నిపుణులను తీసుకునే ప్రణాళికలున్నాయని వెల్లడించారు.

# స్పోర్ట్స్

## ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్..

# ఆరో స్థానంలోకి రోహిత్ శర్మ

ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా భారత బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ధర్మశాల వేదికగా జరిగిన టెస్టులో అశ్విన్ తొమ్మిది వికెట్లు కూల్చి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. టీమిండియా మరో బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా మూడోస్థానానికి స్థానానికి పడిపోగా.. కుల్దీప్ యాదవ్ ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్ సైతం తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు.

**మూడోస్థానానికి బూమ్రా**

ధర్మశాలతో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నేలకూల్చాడు. రెండు ఇన్నింగ్స్‌లతో కలిపి అశ్విన్ 128 పరుగులు ఇచ్చి.. తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జస్‌ప్రీత్ బూమ్రా కొనసాగాడు. అశ్విన్‌కు 870 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ 847 రెండో స్థానంలో, జస్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో కొనసాగుతున్నారు. కగిసో రబడ నాలుగు, పాట్ కమిన్స్ ఐదో స్థానంలో నిలిచారు. టాప్-10 బౌలర్లలో రవీంద్ర జడేజా ఏడో స్థానంలో




ఉన్నాడు. అదే సమయంలో కుల్దీప్ యాదవ్ టాప్-20లో చోటు దక్కించుకున్నాడు. కుల్దీప్ 15 స్థానాలను మెరుగుపరుచుకొని.. 16వ స్థానంలో నిలిచాడు. టాప్-20 భారత బౌలర్లు నలుగురు ఉన్నారు.

**ఆరో స్థానంలో రోహిత్ శర్మ**

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో రోహిత్, యశస్వి జైస్వాల్ మెరిశారు. ధర్మశాలలో సెంచరీలు చేసిన రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌ను మెరుగుపరుకున్నారు. రోహిత్ శర్మ ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరాడు. జైస్వాల్ రెండు స్థానాలు మెరుగుపరుచుకొని ఎనిమిదో స్థానంలో నిలిచాడు. విరాట్ కోహ్లీ ర్యాంకు దిగజారింది. ప్రస్తుతం తొమ్మిదవ స్థానంలో కొనసాగుతున్నాడు. రిషబ్ పంత్ సైతం ర్యాంకు దిగజారి.. 15వ స్థానానికి చేరాడు. ధర్మశాల టెస్టులో అద్భుత సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్ 21వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక టెస్ట్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా న్యూజిలాండ్ ఆటగాడు కేన్ విలియమ్సన్ కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ రెండో స్థానం, పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజం మూడో స్థానంలో, న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచెల్ నాలుగో స్థానంలో, ఆస్ట్రేలియాకు ఆటగాడు స్టీవ్ స్మిత్ ఐదో స్థానంలో ఉన్నాడు.

**ఆల్ రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో జడేజా**

టెస్టు ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అశ్విన్ రెండో స్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌కు చెందిన షకీబ్ అల్ హసన్ మూడో స్థానంలో, ఇంగ్లండ్‌కు చెందిన రూట్ నాలుగో స్థానంలో ఉన్నారు. వెస్టిండీస్‌కు చెందిన జాసన్ హోల్డర్ ఐదో స్థానంలో ఉన్నాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ ఒక స్థానం కోల్పోయి ఆరో స్థానానికి చేరాడు.

## సచిన్ రికార్డును బ్రేక్ చేసిన ముషీర్ ఖాన్



**ముంబై:** రంజీ ట్రోఫీ ఫైనల్లో ముంబై బ్యాటర్ ముషీర్ ఖాన్ టాప్ ఫామ్‌లో ఉన్నాడు. విదర్భతో జరుగుతున్న ఫైనల్లో అతను 136 రన్స్ చేశాడు. 326 బంతుల్లో 10 ఫోర్లతో అతను సెంచరీ చేశాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ముంబైకి 500 రన్స్ ఆధిక్యం దక్కింది. అయితే రంజీ ట్రోఫీ ఫైనల్లో సెంచరీ కొట్టిన యువ ముంబై బ్యాటర్‌గా ముషీర్ ఖాన్ తన ఖాతాలో ఓ రికార్డు వేసుకున్నాడు. గతంలో ఆ రికార్డు సచిన్ పేరిట ఉంది. ముషీర్ సోదరుడు సర్ఫరాజ్ ఖాన్ ప్రస్తుతం టీమిండియాకు ఆడుతున్న విషయం తెలిసిందే. ముషీర్ ప్రస్తుతం వయసు 19 ఏళ్ల 14 రోజులు. ఇక సచిన్ టెండూల్కర్ 94-95 సీజన్‌లో రెండు సెంచరీలు చేశాడు. అయితే అప్పుడు సచిన్ వయసు 22 ఏళ్లు. ఈ సీజన్‌లో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లోనూ ముషీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 131 బంతుల్లో అతను 55 రన్స్ చేశాడు. దాంట్లో ఆరు బౌండరీలు ఉన్నాయి. సెమీస్‌లో శార్దూల్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. ముంబైతో జరుగుతున్న ఫైనల్లో ఇవాళ నాలుగవ రోజు ఆటలో విదర్భ వికెట్ నష్టపోకుండా 51 రన్స్ చేసింది. ఆ జట్టుకు 538 రన్స్ టార్గెట్ ఇచ్చింది ముంబై. అథర్వ టైడే, ధ్రువ్ షోరే ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్.. టోర్నీ మొత్తానికి ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ ఔట్

మరో రెండు వారాల్లో మొదలుకావాల్సి ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్‌కు ముందే ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్ తగిలింది. కొద్దిరోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్ వేలంలో రూ. 4 కోట్ల ధరతో ఢిల్లీ దక్కించుకున్న ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్.. ఈ సీజన్ నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో అతడు ఐపీఎల్ %--% 17 నుంచి తప్పుకుంటున్నట్టు తెలుస్తోంది. మార్చి 22 నుంచి మొదలుకాబోయే ఈ లీగ్‌కు దూరమైన రెండో ఇంగ్లీష్ క్రికెటర్ బ్రూక్. రెండ్రోజుల క్రితం కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఓపెనర్ అయిన జేసన్ రాయ్ కూడా వ్యక్తిగత కారణాలతో టోర్నీ నుంచి నిష్క్రమించిన విషయం విదితమే. గడిచిన రెండేండ్లుగా ఇంగ్లండ్ టెస్టులలో ఆడుతున్న బజ్‌బాల్ విధానానికి కరెక్ట్‌గా సూట్ అయిన బ్రూక్ మిడిలార్డర్‌లో కీలక బ్యాటర్. కొద్దిరోజుల క్రితమే ఇంగ్లండ్ జట్టు.. భారత పర్యటనకు రాగా ఈ టూర్‌కు కూడా బ్రూక్ మిస్ అయ్యాడు. సరిగ్గా ఇంగ్లండ్ జట్టు భారత్‌కు రావడానికి కొద్దిరోజుల ముందే అతడు కుటుంబ కారణాలతో ఈ సిరీస్‌కు దూరమైనట్టు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఒక ప్రకటనలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్



టెస్టు సిరీస్ ముగిసినా బ్రూక్ మాత్రం ఐపీఎల్‌కు కూడా దూరమవడం గమనార్హం. గత సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ రూ. 13.25 కోట్ల భారీ ధరతో కొనుగోలు చేసినా బ్రూక్ దారుణంగా విఫలమయ్యాడు. 2023లో ఎస్ఆర్‌హెచ్‌కు ఆడుతూ 190 పరుగులు మాత్రమే చేసిన బ్రూక్‌ను ఆ ఫ్రాంచైజీ వేలానికి వదిలేసింది. దీంతో వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ. 4 కోట్లకు దక్కించుకుంది.



# పుష్పా 2 షూట్ కి బ్రేక్!

ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా షూటింగ్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. పుష్ప ఫస్ట్ పార్ట్ రిలీజై సంచలనం సృష్టించడంతో.. అదే రేంజ్‌లో సెకండ్ పార్ట్‌ను తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ సుకుమార్.ఈ సినిమా కోసం అల్లు అర్జున్ ఇంతగానో శ్రమిస్తున్నాడు. పాన్ వరల్డ్ రేంజ్‌లో తన సత్తా చాటుకునేందుకు కసిగా ప్రయత్నిస్తున్నాడు. ఈ నేపధ్యంలో సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సినిమా కొత్త స్కెడ్యూల్ విశాఖపట్నంలో ప్రారంభించారు మేకర్స్. దీనికోసం అల్లు అర్జున్ విశాక చేరుకున్నారు. అక్కడ అభిమానులు భారీ ఎత్తున స్వాగత కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో అక్కడ సందడి చేశాడు బన్ని. మరో పక్కన సుకుమార్ కూడా విశాఖకు చేరుకున్నారు ఈ నేపథ్యంలో షూటింగ్ ప్రారంభించే సమయానికి అల్లు అర్జున్ అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తుంది. అయితే ఆయనకు ఏం జరిగింది.. ఎప్పుడు ఎలా ఉందనే ఆంశంపై క్లారిటీ రాలేదు. కాగా వైజాగ్ నుంచి బన్ని హుటాహుటీన బయలుదేరి హైదరాబాద్ వచ్చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తల్లో నిజమెంత ఉందో క్లారిటీ రావాల్సి ఉంది. పుష్ప 2 సినిమా ఇండిపెండెన్స్ డే సందర్భంగా జనవరి 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ తో పాటు సుకుమార్ సొంత బ్యానర్‌లో ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. విశాఖపట్నం పోర్ట్ లో కొన్ని సీన్స్ షూటింగ్ చేయాలని యూనిట్ నిర్ణయించుకున్నారు. అయితే అల్లు అర్జున్ అనారోగ్యంతో ఇప్పుడు ఆ ప్లాన్లు క్యాన్సిల్ చేసినట్లు సమాచారం. అయితే ఇతర యూనిట్ సభ్యులతో షూట్ నిర్వహిస్తారా..? లేదా అల్లు అర్జున్ కోసం షూటింగ్ వాయిదా పడుతుందా..? అనే విషయంపై కూడా క్లారిటీ రావాల్సి ఉంది.

# కరిష్మా కపూర్ సంచలన వ్యాఖ్య!


సినీ ప్రపంచంలో డేటింగ్, పెళ్లి, డివోర్స్‌వంటివి చాలా కామన్. ఇందుకు సంబంధించి అనేక సార్లు వార్తలను వింటుంటాం. ఇది ఇలా ఉండగా.. విడాకులు తీసుకున్న ఓ హీరోయిన్ తాజాగా తన వైవాహిక జీవితం గురించి పెను సంచలన విషయాలను తెలియ చేసింది. ఆమె మాజీ భర్త తనపై ఏకంగా వేలం పాట పెట్టాడని ఆమె చెప్పుకొచ్చింది. అందులోనూ హనీమూన్‌లో అతడితో పాటు స్నేహితులతో కూడా కలిసి తాను సన్నిహితంగా గడపాలని ఆయన తనని బలవంతం చేసినట్లు గుర్తుచేసుకుని ఎమోషనల్ అయింది. మరి ఆ హీరోయిన్ ఎవరో కాదు.. బాలీవుడ్ స్టార్ కరీష్మా కపూర్. బాలీవుడ్ ఇండస్ట్రీలో కపూర్ ఫ్యామిలీకి ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. వీరి కుటుంబం నుంచి వచ్చిన హీరోయినే కరిష్మా కపూర్. ప్రేమ ఖైదీ అనే సినిమాతో హీరోయిన్‌గా తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఆపై అనేక సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా తార స్థాయికి ఎదిగింది. ఇలా ఇండస్ట్రీలో పదేళ్ల పాటు తన జోరు చూపిస్తూ దూసుకెళ్లింది. ఇందులో భాగంగానే ఆమె పలు అవార్డులను కూడా కైవసం చేసుకుంది. కెరీర్ మంచి ఫామ్‌లో ఉన్న సమయం లోనే ఆవిడ హీరో అజయ్ దేవగణ్‌తో పీకల్లోతు ప్రేమాయణంను నడిపించింది. కాకపోతే అది వర్కౌట్ కాలేదు. ఆపై అభిషేక్ బచ్చన్ ను ఎంగేజ్మెంట్ కూడా చేసుకుంది. కాకపోతే ఇది కూడా ఎక్కువ కాలం నిలవలేదు. ఆ తర్వాత 2003లో ప్రముఖ వ్యాపారవేత్త సంజయ్ కపూర్ తో ఆమె పెళ్లి పీటలు ఎక్కింది. ఆయనతో పెళ్లి జరిగాక కూడా కరీష్మా కెరీర్ ను బాగానే కొనసాగించింది. అంతేకాదు వీరికి ఇద్దరు బిడ్డలు కూడా. కొంతకాలానికి సంజయ్ తో కూడా మనస్పర్థలు రావడంతో 2016 లోనే విడాకులు ఇచ్చేసింది. కాకపోతే ఇప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి.



# శ్రీవిష్ణు 'ఓం భీమ్ బుష్' ట్రైలర్ వచ్చేది అప్పుడే.!

టాలీవుడ్ యువ నటులు శ్రీవిష్ణు, రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఓం భీమ్ బుష్' నో లాజిక్.. ఓన్లీ మ్యాజిక్ అనేది ఉపశీర్షిక. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు 'హుషార్' ఫేమ్ శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమా మార్చి 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీకి ఇంకా తొమ్మిది రోజులే ఉండటంతో ప్రమోషన్స్ వేగం పెంచింది చిత్రయూనిట్. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ట్రైలర్‌ను మార్చి 15న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక బ్రోచేవారెవరురా తర్వాత (శ్రీవిష్ణు, రాహుల్ రామకృష్ణ, ప్రియదర్శి) కాంబో రిపీట్ అవుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. వి.సెల్యులాయిడ్‌తో కలిసి సునీల్ బలుసు ఈ సినిమాను నిర్మిస్తుండగా.. యు.వి.క్రియేషన్స్ సంస్థ సమర్పిస్తోంది.






## 21 రోజుల షూటింగ్ ఫుటేజ్ పోయింది

### 'లాల్ సలాం' డిజాస్టర్‌పై ఐశ్వర్యా రజినీకాంత్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం లాల్‌సలామ్ ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 9న భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా ఫెయిల్యూర్‌కు కారణం రజినీకాంతే అని ఐశ్వర్య రజినీకాంత్ అని ప్రకటించిన విషయం తెలిసిందే. రజనీకాంత్ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రజెంటేషన్‌కు సంబంధించి స్క్రిప్ట్‌లో కొన్ని మార్పుచేర్పులు చేసి.. కమర్షియల్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేశాం. ఈ మార్పులు సినిమా పరాజయానికి కారణమయ్యాయి. అని ఐశ్వర్య తెలిపింది. అయితే తాజాగా ఈ మూవీ పరాజయానికి సంబంధించి మరో విషయాన్ని పంచుకుంది. ఈ మూవీ ఫస్ట్ ఆఫ్‌కు సంబంధించి 21 రోజుల ఫుటేజ్ కోల్పోయినట్లు ఐశ్వర్య తాజాగా వెల్లడించింది. క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలను 20 కెమెరాలతో నిజమైన మ్యాచ్‌లా షూట్ చేశాం. మా దురదృష్టం కొద్ది అది పోగొట్టుకున్నాం. మాకు ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పటికి విష్ణు విశాల్, నాన్న (రజనీకాంత్) సహా మరికొంతమంది నటులు వేరే సినిమాల కోసం గెటప్‌లు మార్చుకున్నారు. అందుకే రీ షూట్ చేయలేకపోయాం. చివరికి మిగిలి ఉన్న దానితో సినిమాను ఎడిట్ చేశాం' ఈ ప్రభావం సినిమాపై గట్టిగా పడిందంటూ ఐశ్వర్య చెప్పుకొచ్చింది.



# నేను చిరంజీవికి వీరాభిమానిని

ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన వ్యక్తి అదిత్ అరుణ్ (త్రిగుణ్). తనకున్న టాలెంట్‌తో హీరోగా ఎదిగాడు. పలు చిత్రాలు చేసినప్పటికీ ఇప్పటికీ సరైన గుర్తింపు రాలేదు. దీని గురించి తాజా ఇంటర్వ్యూలో అతడు మాట్లాడుతూ.. 'నేను చాలా సినిమాలు చేశాను. కానీ ఇప్పటికీ సరైన గుర్తింపు లేదు. నేను చిరంజీవికి వీరాభిమానిని. స్కూల్‌లో ఉన్నప్పుడే ఆయన్ను కలిశాను. మా ఇంట్లో చిరంజీవిది తప్ప ఎవరి ఫోటో ఉండదు. ఆయన కూతురు సుష్మితతో పరిచయముంది. నన్ను చిరుకు పరిచయం చేస్తానంది కానీ నేను ఒప్పుకోలేదు. ఏదో ఒక రోజు నా పేరు తనకు తెలుస్తుంది.. ఆరోజే తనను కలుస్తానని చెప్పాను.

**అది జీవితంలో మర్చిపోలేను**

నా జీవితంలో మర్చిపోలేని సంఘటన ఇది.. నేను ఉద్వేగం సినిమా చేశాను (త్వరలో రిలీజవుతుంది). ఆ సినిమా చివరి రోజు షూటింగ్... ఉదయం రెడీ అవుతున్నాను, ఇంతలో నాన్న నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. అమ్మ చనిపోయిందని చెప్పాడు. నిర్మాతకు షూటింగ్‌కు రాలేనని ఎలా చెప్పాలా? అని చాలా టెన్షన్ పడ్డాను. సినిమాకు డబ్బుల్లేని రోజులు, ఫ్లాప్ అయినప్పుడు, సినిమా ఆగిపోయిననాడు.. ఎన్నడూ అంత టెన్షన్ పడలేదు. ఆరోజు మాత్రం ఓపక్క కన్నీళు, మరోపక్క చెమటలు పట్టాయి. నిర్మాతకు చెప్తే వెంటనే షూటింగ్ క్యాన్సల్ చేశాడు.

**ఇంటికి రౌడీలను పంపించారు**

పా.రంజిత్.. అట్టకత్తి సినిమాకు నన్నే హీరో అనుకున్నాడు. కానీ అప్పటికే చేతిలో మరో సినిమా ఒప్పుకోవడంతో అది చేయలేక పోయాను. ఆ విషయంలో ఇప్పటికీ రిగ్రెట్ ఫీలవుతుంటాను. రెండేళ్లక్రితం.. కొందరు ఓ సినిమా షూట్ చేస్తున్నామని అడ్వాన్స్ ఇచ్చి ఫోటోలు తీశారు. తీరా నన్ను పక్కన పెట్టి ఓ హీరో కుమారుడిని పెట్టారు. నాకు కోపమొచ్చి అడ్వాన్స్ తిరిగివ్వలేదు. ఇంటికి రౌడీలను పంపించారు. బెదిరించారు.. అయినా బెదరలేదు' అని చెప్పుకొచ్చాడు అదిత్ అరుణ్.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com